www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:55 MONDAY ,JULY 06,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 55 సోమవారం 06 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-



## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంత్రి జూపల్లి

**ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మంత్రి**

హంసకలం వార్త : అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియజేసినారు. కొల్లాపూర్ మున్సిపా లిటీ పరిధిలో 9వ వార్డుకు సంబంధించిన రేణుక రామ నరసింహకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషాతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దంపతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇంది రమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు. మిగతా2లో

## రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం



**ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు**

హంసకలం వార్త :రాష్ట్రంలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. ఆదివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు మిగతా2లో



## సర్కారు బడుల వైపు ప్రజల అడుగులు

**రేవంత్ రెడ్డి పాలనలో పూర్వ వైభవం పొందుతున్న ప్రభుత్వ పాఠశాలలు**

హంసకలం వార్త : రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణల ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వ వైభవం వస్తోంది. ఒకప్పుడు విద్యార్థుల కొరతతో మూతపడిన సర్కారు బడులు ఇప్పుడు తిరిగి కళకళలాడుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏళ్లుగా మూతబడి ఉన్న పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం నుంచి మళ్లీ తెరుచుకుంటుండటం విశేషం. జగిత్యాల జిల్లాలోనే 13 ప్రభుత్వ మిగతా2లో



## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత

**కల్లూరు మండలంలో 15 కోట్ల వ్యయం తో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ..**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు..**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..**

హంసకలం వార్త : ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ల లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామం లో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం మిగతా2లో

## రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంప్రదాయ కుల వృత్తుల కళాకారులకు స్టాల్స్



**●ఆషాఢ బోనాల సందర్భంగా జూలై 16 నుంచి హైదరాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం.**

**●బోనాల మట్టి కుండలు తదితర వస్తువులు ప్రజలు కొనుగోలు చేసి చేతివృత్తులను ప్రోత్సహించాలి ... మంత్రి పొన్నం ప్రభాకర్.**

హంసకలం వార్త : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాల సందర్భంగా జూలై 16 నుంచి హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్ (పెద్ద అంబేద్కర్ విగ్రహం పక్కన) రాష్ట్రస్థాయి చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాల మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల పండుగకుఅవసరమైన అన్ని రకాల చేతి వృత్తుల ఉత్పత్తులు ఒకే వేది కపై ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయ కళలు, గ్రామీణవృత్తిదారులకు ఈ మేళా మిగతా2లో



## కన్నెపల్లి పర్యటన

**కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు**



-కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనకు బయలుదేరిన కేటీఆర్
-జనగామ జిల్లా పెంబర్తి వద్ద కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు
-భారీ కాన్వాయ్‌కు అనుమతి లేదంటూ పోలీసుల అభ్యంతరం
-కేటీఆర్, బీఆర్ఎస్ నేతలతో పోలీసుల స్వల్ప వాగ్వాదం
-చర్చల తర్వాత కేటీఆర్ పర్యటనకు అనుమతి

హంసకలం వార్త బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌కు జనగామ జిల్లాలో పోలీసుల నుంచి అడ్డంకి ఎదురైంది. కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటనకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఆయనను పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం కేటీఆర్ తన పర్యట నలో భాగంగా భారీ సంఖ్యలో వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో కన్నెపల్లికి బయలుదేరారు. 2లో

## తెలంగాణలో పెన్షన్ల స్కామ్‌కు చెక్

**3 లక్షల మంది అర్హులకు కొత్తగా ఆసరా!**



- తెలంగాణలో భారీ పెన్షన్ల కుంభకోణం గుర్తింపు
- లక్ష మంది అనర్హులు, మృతుల పేర్లతో డబ్బు డ్రా చేస్తున్నట్లు వెల్లడి
- అనర్హులను తొలగించి, వారి స్థానంలో కొత్తవారికి అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 3 లక్షల మందికి పెన్షన్ల మంజూరుకు నిర్ణయం
- ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వ నిర్ణయంతో ఊరట

హంసకలం వార్త : తెలంగాణలో అర్హులైన నిరుపేదలకు అండగా ఉండాల్సిన సామాజిక భద్రతా పెన్షన్ల వ్యవస్థలో ఏళ్లుగా జరుగుతున్న భారీ దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసిం ది. సంక్షేమ ఫలాలు దుర్వినియోగం కాకుండా చూడాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగుచూశాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా అనర్హులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెన్షన్లు పొందుతున్నట్లు అధికారికంగా నిర్ధారించారు. మిగతా2లో




## ప్రతి 12 ఏళ్లకోసారి శివలింగంపై పిడుగు పడుతుంది

**అయినా చెక్కుచెదరని ఈ శివాలయం రహస్యం ఏంటి.?**

హంసకలం వార్త : హిమాచల్ ప్రదేశ్‌లోని బిజ్లీ మహాదేవ్ ఆలయంలో ప్రతి 12 ఏళ్లకోసారి పిడుగు నేరుగా శివలింగంపై పడుతుందని స్థానిక విశ్వాసం. పిడుగుతో శివలింగం విరిగిపోయినా, ప్రత్యేక పూజలతో తిరిగి పూర్వస్థితికి రావడం ఈ ఆలయాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా నిలబెడుతోంది. మన దేశంలో ఎన్నో పురాతన దేవాలయాలు తమ చరిత్ర, ఆధ్యాత్మికత, రహస్యాలతో భక్తులను, పరిశోధకులను ఆశ్చర్యపరుస్తుంటాయి. అలాంటి అద్భుత క్షేత్రాల్లో మిగతా2లో

## దేశవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరిక...!



2

# రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంప్రదాయ కుల వృత్తుల కళాకారులకు స్టాల్స్

బోనాల పండుగకుఅవసరమైన అన్ని రకాల చేతి వృత్తుల ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయ కళలు, గ్రామీణ వృత్తిదా రులకు ఈ మేళా గొప్ప వేదికగా నిలుస్తుందని, బోనాలు కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా తెలంగాణ సంస్కృతి, కళలు, చేతివృత్తుల వైభవాన్ని ప్రతిబింబించే మహోత్సవమని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, నేత కళాకారులు, బంగారు పనివారు, రాతి శిల్పులు, బుట్టల తయారీదారులు, తోలు కళాకారులు తదితర సంప్రదాయ కులవృత్తులకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించే అవకా శాన్ని ఈ మేళా కల్పిస్తోందని తెలిపారు. బోనాల సందర్భంగా అవసరమయ్యే మట్టి బోనం కుండలు, మట్టి దీపాలు, వెదురు బుట్టలు, గంపలు, జల్లెడలు, పిత్తళి ,రాగి చెంబులు, కలశాలు, ఘటాలు, గంటలు, పూజా సామగ్రి, వెదురు అలంకరణ వస్తువులు, పూల దండలు, తోరణాలు, బోనం అలంకరణ వస్త్రాలు, గాజులు, పూసల అలంకరణ సామగ్రి, పోతురాజు ఉపయోగించే కొరడాలు, కాళ్ల గజ్జెలు, డప్పులు, డోలు వంటి సంప్రదాయ వాద్యాలు, చెక్కతో తయారుచేసిన పూజా పీటలు, చిన్న మండపాలు తదితర అనేక వస్తువులు ఈ మేళాలో అందుబాటులో ఉంటాయని మంత్రి వివరించారు. బోనాల పండుగతో కుమ్మరి, మేదరి, కంసాలి, వడ్రంగి, డప్పు కళాకారులు, పూల వ్యాపారులు, వస్త్ర కళాకారులు తదితర వేలాది మంది సంప్రదాయ చేతివృత్తి దారులకు ఉపాధి లభిస్తుందని, ఈ మేళా వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మరింత ఎక్కువ మంది చేతివృత్తి కళాకారులకు అవకాశం కల్పిస్తూ, అధిక సంఖ్యలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో కుమ్మరి, మేదరి, వడ్రంగి, గీత కార్మికులు, పూసల కళాకారులు, కంచరి, నేత తదితర వృత్తుల వారు విజయవంతంగా తమ ఉత్పత్తులను విక్రయించారని, ఈసారి ఇంకా ఎక్కువ కులవృత్తులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం చేతివృత్తుల పరిరక్షణకు, సంప్రదాయ కళాకారుల జీవనోపాధి బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, ఆదాయాన్ని పెంచడం, యువతను సంప్రదాయ వృత్తుల వైపు ప్రోత్సహించడం ఈ మేళా ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో వివిధ కుల వృత్తుల కళాకారులకు హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏగ్రౌండ్స్‌లో నేరుగా అమ్మకాలు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బోనాల ఉత్సవాలసందర్భంగా నగరానికి వచ్చే లక్షలాది మంది భక్తులు ఈ మేళాను సందర్శించిచేతివృత్తుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కళాకారుల కుటుంబాలకు అండగా నిలవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మనం కొనుగోలు చేసే ప్రతి చేతి ఉత్పత్తి ఒక కళాకారుడికుటుంబానికి భరోసా, ఒక సంప్రదాయ వృత్తికి జీవం అని పేర్కొన్న మంత్రి, తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ చేతివృత్తులకు కొత్త ఊపునిచ్చే ఈ మేళానువిజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలని కోరారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలోనిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి చేతివృత్తుల మేళాను ప్రోత్సహించేందుకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ మేళాను సందర్శించి సంప్రదాయ చేతివృత్తులను ఆదరించివిజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం

ఆదివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మండల కేంద్రంలో మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని, 143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. అర్హులైన పెంకుటిల్లు ఉన్నవారికి,సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతు ందని, రేషన్ కార్డులు జారీ చేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో పంచా యతీరాజ్ ఆధ్వర్యంలో 36 కోట్ల రూపాయలతో 56 కిలోమీటర్ల మేర రహదారులు, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 63 కోట్ల రూపాయల వ్యయంతో రహదారులు నిర్మించడం జరుగుతుందని, భీమారం మండల పరిధిలో 6 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అమృత్ 2.0 పథకం క్రింద ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంపై కొందరు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలలో ఆందోళనలు కలిగిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణలో వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని,1 కోటి 60 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి నిధులతో బైపాస్ రోడ్డు నిర్మించడం జరుగుతుందని, 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 20 షాపులలో పేద వ్యాపారస్తులకు ప్రాధాన్యత ఇచ్చి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...12 కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో చెన్నూర్ నియోజకవర్గంలో రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని గ్రామాలలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి.సి. మురుగు కాలువలలో మ్యాజిక్ సోక్ ఫీట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, తద్వారా భూగర్భ జలశాతాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.డిఎంఎఫ్ టి,సిఎస్ ఆర్ నిధులతో భీమారంలో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైనారిటీ సంక్షేమ వసతి గృహంలో మధ్యాహ్న భోజనం విషయంలో ఏర్పడిన గందరగోళంలో ఎలాంటి వాస్తవం లేదని, కొంతమంది ఉద్దేశపూర్వకంగా పిల్లలతో అబద్ధాలు చెప్పించారని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యారంగంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు ఇతర ప్రభుత్వ సంబంధిత విద్యా సంస్థలలో ఈ సంవత్సరం నో అడ్మిషన్ బోర్డులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 3 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి ప ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యాసంస్థలలో సి.సి. కెమెరాల తో పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యార్థులకు 200 శాతం కాస్మోటిక్, 40 శాతం డైట్ చార్జీలు పెంచి అందించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాలలు,అదనపు తరగతి గదులు నిర్మించడం జరుగుతుందని, ఆర్.ఓ. ప్లాంట్లు ఏర్పాటుచేసి శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు నిర్మించుకున్న ఇంటిని జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...చెన్నూరు నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు మరో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు అనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ. 8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు.

# దేశవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరిక

దేశంలోని పలు రాష్ట్రాల్లో బలమైన అల్పపీడనం ప్రభావంతో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం..గుజరాత్, కొంకణ్-గోవా,మధ్య మహారాష్ట్ర, ఒడిశా,పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 7 నుంచి 20 సెంటీమీటర్ల వరకు అతి భారీ వర్షాలు,కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,అలాగే తీర కర్ణాటక,తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,తూర్పు రాజస్థాన్, తెలంగాణ,విదర్భ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.ఇక అండమాన్-నికోబార్ దీవులు, అస్సాం-మేఘాలయ,కోస్తా ఆంధ్రప్రదేశ్, గంగా పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్,అంతర్గత కర్ణాటక, కేరళ-మాహె,మరాఠ్వాడా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తమిళనాడు-పుదుచ్చేరి-కరైకల్, ఉత్తరాఖండ్, పశ్చిమ రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కర్ణాటక, లక్షద్వీప్, రాయలసీమ ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అనవసర ప్రయాణాలు చేయకుండా ఉండాలని, నదులు, వాగులు, చెరువుల సమీప ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాల సమయంలో విద్యుత్ తీగలు, నీటితో నిండిన లోతట్టు ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కన్నెపల్లి పర్యటన: కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు

దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం కేటీఆర్ తన పర్యటనలో భాగంగా భారీ సంఖ్యలో వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో కన్నెపల్లికి బయలుదేరారు. అయితే, ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని పోలీసులు పెంబర్తి వద్ద వాహనాలను నిలిపివేశారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కేటీఆర్ జోక్యం చేసుకుని, తన కాన్వాయ్‌లోని అన్ని వాహనాలను అనుమతించాల్సిందేనని పట్టుబట్టారు. కాన్వాయ్‌ను నిలిపివేయడంపై ఆయన పోలీసు అధికారులతో మాట్లాడారు. కొద్దిసేపటి చర్చల తర్వాత పోలీసులు వెనక్కి తగ్గడంతో, కేటీఆర్ కాన్వాయ్ యథావిధిగా కన్నెపల్లి పంప్‌హౌస్ వైపు తన పర్యటనను కొనసాగించింది.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దంపతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్ కుడికిల్ల సర్పంచ్ రఘుపతిరావు, తొమ్మిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిన్, కృష్ణ, మస్తాన్, అహ్మద్, జంబులు, షాకీర్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల వైపు ప్రజల అడుగులు..

జగిత్యాల జిల్లాలోనే 13 ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రైవేట్ పాఠశాలల బస్సులు గ్రామాల్లోకి రాకుండా అడ్డుకునే స్థాయిలో ప్రజలు ముందుకొస్తున్నారు. సర్కారీ బడుల అభివృద్ధికి గ్రామస్థులు స్వచ్ఛందంగా సహకరిస్తూ విద్యా విప్లవానికి శ్రీకారం చుడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై పెరుగుతున్న విశ్వాసం తెలంగాణలో విద్యా రంగానికి కొత్త ఊపునిస్తూ, సర్కారు బడుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది.

## తెలంగాణలో పెన్షన్ల స్కామ్‌కు చెక్..

మరింత దారుణమైన విషయం ఏమిటంటే.. కొన్నేళ్ల క్రితం మరణించిన లబ్ధిదారుల పేర్లను జాబితా నుంచి తొలగించకుండా, వారి స్థానంలో కొందరు అక్రమార్కులు అధికారుల కళ్లుగప్పి నెలనెలా డబ్బులు డ్రా చేస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఈ భారీ అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను ఆయుధంగా ప్రయోగించింది. లబ్ధిదారులు జీవించి ఉన్నారో లేదో నిర్ధారించే 'లైఫ్ అథెంటికేషన్' ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరి చేయడంతో దొంగ పెన్షన్ల దందా బట్టబయలైంది. ఈ డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా మరణించిన వారి వివరాలు, ఇతర అనర్హుల సమాచారం స్పష్టంగా వెల్లడైంది. దీంతో తక్షణమే స్పందించిన ఉన్నతాధికారులు, గుర్తించిన లక్ష మంది అనర్హుల పేర్లను లబ్ధిదారుల జాబితా నుంచి శాశ్వతంగా తొలగించాలని తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్షాళనతో ప్రభుత్వ ఖజానాకు ప్రతి నెలా వృథాగా పోతున్న కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా కానుంది. అయితే, అనర్హుల తొలగింపు ద్వారా మిగిలే నిధులను నిజమైన లబ్ధిదారులకే అందించాలని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2 లక్షల మంది అర్హులకు పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రక్రియ కొనసాగుతుండగా, దానికి అదనంగా తాజాగా గుర్తించిన లక్ష మంది అనర్హుల స్థానంలో మరో లక్ష మంది కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం 3 లక్షల మంది నిరుపేదలకు కొత్తగా ఆర్థిక భద్రత లభించనుంది. ఇందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, నిధుల సర్దుబాటుపై రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, దివ్యాంగుల్లో సరికొత్త ఆశలు చిగురించాయి. ప్రస్తుతం గ్రామ, వార్డు స్థాయిల్లో అర్హులను గుర్తించే సర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అర్హుల వడపోత ప్రక్రియ తుది దశకు చేరుకుందని, త్వరలోనే లబ్ధిదారుల తుది జాబితాను అధికారికంగా విడుదల చేసి, కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సచివాలయ ఉన్నత వర్గాలు వెల్లడించాయి.

## ప్రతి 12 ఏళ్లకోసారి శివలింగంపై పిడుగు పడుతుంది..

మన దేశంలో ఎన్నో పురాతన దేవాలయాలు తమ చరిత్ర, ఆధ్యాత్మికత, రహస్యాలతో భక్తులను, పరిశోధకులను ఆశ్చర్యపరుస్తుంటాయి. అలాంటి అద్భుత క్షేత్రాల్లో ఒకటి హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం కుల్లు జిల్లాలో ఎత్తైన పర్వత శిఖరంపై వెలసిన 'బిజ్లీ మహాదేవ ఆలయం'. 'దేవభూమి'గా ప్రసిద్ధి చెందిన హిమాచల్‌లోని ఈ శివాలయం ప్రకృతి సోయగాలతో పాటు ఒక ఆశ్చర్యకరమైన విశేషం వల్ల ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.ప్రతి 12 ఏళ్లకు ఒకసారి శివలింగాన్ని తాకే పిడుగు స్థానిక విశ్వాసాల ప్రకారం, సుమారు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి భారీ పిడుగు నేరుగా ఆలయంలోని శివలింగంపై పడుతుంది. ఆ పిడుగుపాటు తీవ్రతకు గర్భగుడిలో ప్రతిష్ఠించిన శివలింగం అనేక ముక్కలుగా విరిగిపోతుంది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... అంతటి శక్తివంతమైన పిడుగుపాటు జరిగినా ఆలయ నిర్మాణానికి మాత్రం ఎలాంటి నష్టం జరగదని భక్తులు చెబుతారు. భక్తుల నమ్మకం ఇదే... ఈ అద్భుతం వెనుక స్థానికులు ఒక బలమైన విశ్వాసాన్ని కలిగి ఉన్నారు. గ్రామ ప్రజలను, పరిసర ప్రాంతాలను పిడుగుపాటు నుంచి కాపాడేందుకు పరమశివుడే ఆ మెరుపు శక్తిని తనపైకి స్వీకరిస్తాడని వారు నమ్ముతారు. అందుకే ఈ ఆలయాన్ని 'బిజ్లీ మహాదేవ్' (పిడుగు మహాదేవుడు)గా పూజిస్తారు.

# సంపాదకీయం

## బాధిత హిందూ దళితులకే రిజర్వేషన్లు దక్కాలి!

సమాజంలో అంటరానితనానికి గురై, ఊరి బయటకు వెలివేయబడిన ప్రజలను.. భారత రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించి వారి అభ్యున్నతి కొరకు కల్పించిందే రిజర్వేషన్ విధానం. రాజ్యాంగం అమలై 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా ఎక్కువ శాతం దళితులు అభివృద్ధి సాధించకపోవడానికి కారణం ఈ ఎస్సీ రిజర్వేషన్ల లబ్ధిని నిజమైన ఎస్సీలకు అందించడంలో ప్రభుత్వాలు, అధికారులు, రాజకీయ నాయకులు విఫలం కావటమే! ఇస్లాం, క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలు దొడ్డిదారిలో ఎస్సీ సర్టిఫికెట్లు పొంది, హిందూ ఎస్సీలకు చెందాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలను కొల్లగొడుతున్నారు. నిజానికి ఎస్సీలు క్రైస్తవ మతంలోకి మారితే బీసీ--సీ కేటగిరిలో వారికి రిజర్వేషన్ అవకాశాలు లభిస్తాయి, ముస్లింలలో నిమ్న వర్గాలకు బీసీ--ఈ కేటగిరీలో రిజర్వేషన్ కల్పిస్తున్నారు. అంతేకాక మతం మారినవారికి మరెన్నో ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయి. 1) ఎస్సీ/ఎస్టీ/బీసీ విద్యార్థులకు ఉన్న విధంగానే మైనారిటీ విద్యార్థులకు కూడా పూర్తి ప్రభుత్వ ఖర్చుతో నడపబడే ప్రత్యేక సోషల్ వెల్ఫేర్ మైనారిటీ విద్యా గురుకులాలు ఉన్నాయి. వాటి ద్వారా మతం మారినవారితో సహా ముస్లిం, క్రైస్తవ మైనారిటీల పిల్లలందరూ ఉచితంగా చదువుకోవచ్చు. 2) ఎలాగైతే ఎస్సీ/ ఎస్టీ/బీసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఉన్నాయో అదేవిధంగా ముస్లిం, క్రైస్తవ మైనారిటీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఉన్నాయి, వాటి ద్వారా మతం మారిన వారికి కూడా వ్యాపారానికి రుణాలు, స్వయం ఉపాధి పథకాలు, రుణ రాయితీలు లాంటి అన్ని సదుపాయాలు లభిస్తాయి. 3) ఎస్సీ ఎస్టీల కమిషన్ల మాదిరిగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో మైనారిటీ కమిషన్లు మైనారిటీ ప్రజల అభివృద్ధి, పురోగతుల మూల్యాంకనం చేస్తూ, సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతల నుంచి వారికి రక్షణ కల్పిస్తూ, వారి రాజ్యాంగ హక్కులను పరిరక్షణను పర్యవేక్షిస్తున్నాయి. 4) భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు కూడా లేని ఒక అద్భుత అవకాశం మైనారిటీలకు ఉంది, అదే ఈ ఆర్టికల్ 30. చరిత్రలో అంటరానితనం వల్ల ఏ విద్యా అవకాశాలైతే దళితులకు లభించలేదో, అవి ఆర్టికల్ 30 ద్వారా ముస్లిం, క్రైస్తవ, మైనారిటీలకు కల్పించేందుకు విదేశీ నిధుల సౌలభ్యంతోను, కేంద్ర ప్రభుత్వ సహకారంతోను ప్రత్యేక ప్రైవేట్ విద్యా సంస్థలు ఏర్పరచుకునే వెసులుబాటు ఉంది. అలాంటి మైనారిటీ విద్యా సంస్థలలో ఆయా మతాలకు సంబంధించిన విద్యార్థులకు 75శాతం రిజర్వేషన్ ఉంటుంది. కానీ ఈ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు మాత్రం ఎలాంటి రిజర్వేషన్ ఉండదు. ఈ ప్రత్యేక మైనారిటీ విద్యా సంస్థల ద్వారా మతం మారిన వారికి కూడా చదువుకునే అవకాశం మెండుగా ఉంది. కానీ ఇప్పటికీ 90శాతం హిందూ దళితుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కాలేజీల్లోనే చదువుకుంటున్నారు. మరి మతం మారి ప్రత్యేక మైనారిటీ విద్యా సంస్థల్లో చదువుకునే పిల్లలతో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే పేద హిందూ దళితుల పిల్లలు పోటీపడగలరా? మతం మారినవారికి పైన తెలిపిన అన్ని సదుపాయాలు, అవకాశాలు లభిస్తున్నప్పటికీ, ఇప్పటికీ 90శాతం పేదరికంలో బతుకుతున్న దళిత ప్రజలకు అందాల్సిన ఫలాలను కూడా తామే ఆరగిస్తామనడం ఎంతవరకు సబబు? ఊరి చివరన పూరి గుడిసెల్లో బతుకుతూ దేవాలయాల్లోను, పాఠశాలల్లోను, చివరికి శ్మశానాల్లోను అందరితో పాటు సమాన అవకాశాలు దొరక్క శతాబ్దాలుగా జంతువుల కన్నా హీనంగా చూడబడినది హిందూ మతంలో భాగమైన దళితులే తప్ప, ఈ దేశాన్ని వెయ్యేళ్లపాటు పాలించిన ముస్లిం--క్రైస్తవులు కాదు. ఈ దేశాన్ని పాలించిన వర్గాల్లోకి వెళ్లి బాధిత వర్గాల్లోని కంచంలో భాగం అడగడం ఎంతవరకు సమంజసం? హిందూ మతంలో వివక్ష ఉందనే కారణం చేతనే వారు ఇతర మతాలను స్వీకరించారు కదా, మరి ఇంకా ఎస్సీ రిజర్వేషన్లు కావాలని అనడం ఎంతవరకు సబబు? ఒకప్పుడు ఎక్కువగా అగ్రవర్ణాల కుల అహంకారానికి గురైన హిందూ దళితులు నేడు మతం మారినవారి మతమౌఢ్యం వల్ల కష్టాల పాలవుతున్నారు. ఉదాహరణకు, మతం మారిన క్రైస్తవులు కన్నతల్లిదండ్రులకు కూడా వారి పూర్వ సంస్కృతి ప్రకారం దహన సంస్కారాలు చేయడానికి ఒప్పుకోవడం లేదు, హిందూ దళితులతో పెళ్లి సంబంధాలు కలుపుకోవడానికి ఇష్టపడడం లేదు, కనీసం హిందూ దళితుల శుభకార్యాలకు కూడా వాళ్లు హాజరు కావడం లేదు. ప్రభుత్వ, ప్రైవేటు పని ప్రదేశాలలో హిందూ దళితులను హేళనగా చూస్తున్నారు. అసలు వాళ్లను వాళ్లు దళితులుగా చెప్పు కోవడానికి ఏ మాత్రం ఇష్టపడడం లేదు. దీని అర్థం వారు హిందూ దళితులతో సామాజిక బంధాన్ని పూర్తిగా తెంపుకున్నట్టే కదా? మరి సామాజిక బంధమే లేనప్పుడు రిజర్వేషన్ల బంధం మాత్రం ఎలా ఉంటుంది? అలాగే ఎస్సీల భవిష్యత్తును నిర్ణయించడానికి రంగనాథ్ మిశ్రా కమిషన్‌కు ఉన్న అర్హత ఏమిటి? ఎస్సీలకు సంబంధించిన రాజ్యాంగ హక్కులను, రిజర్వేషన్లను, సంక్షేమ పథకాల అమలును, దళితులపై అత్యాచారాలను అరికట్టే వ్యవస్థలను పర్యవేక్షించేది జాతీయ ఎస్సీ కమిషన్. వారి జీవన స్థితిగతులపై నివేదికలు తయారు చేయగలిగే అర్హత ఆర్టికల్ 341 ప్రకారం కేవలం జాతీయ ఎస్సీ కమిషన్‌కు మాత్రమే ఉన్నది. కానీ 2004లో యూపీఏ ప్రభుత్వం దళిత క్రైస్తవులను ముస్లింలను ఎస్సీలుగా గుర్తించి వారికి రిజర్వేషన్లు కల్పించేందుకు రంగనాథ్ మిశ్రా కమిషన్‌ను నియమించింది. నిజానికి రంగనాథ్ మిశ్రా కమిషన్‌కు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లతో సంబంధమే లేదు. అది కేవలం భాషా మైనారిటీల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయడానికి, వారి సంక్షేమానికి తగిన సిఫార్సులు చేయడానికి 29 అక్టోబర్ 2004న భారత ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన కమిషన్. అలాంటి కమిషన్ ద్వారా ఎస్సీల భవిష్యత్తును నిర్ణయించే నివేదికలు సిద్ధం చేయించి హిందూ దళితులను తప్పుదారి పట్టించడంలో ఎలాంటి కుట్ర దాగి ఉన్నదో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. దేశంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ ప్రజలను మభ్యపెట్టి ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు 'మతం మారితే కులం పోదు' అని 2004లో సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) వేశారు. కానీ హిందూ దళితులకు, ముస్లింలకు, క్రైస్తవులకు సంస్కృతీ సంప్రదాయాల సంబంధమే లేదు. హిందూ దళితుల ఆచార వ్యవహారాలు వేరు, క్రైస్తవుల ముస్లింల ఆచార వ్యవహారాలు వేరు. 'హిందూ సమాజంలో వివక్ష, అంటరానితనం అనుభవించిన వారికి మాత్రమే రిజర్వేషన్లు వర్తిస్తాయి' అని, మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదని, మతపరమైన రిజర్వేషన్ల వల్లనే దేశ విభజన జరిగిందని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఏనాడో అభిప్రాయపడ్డారు.

# జనం విజ్ఞతకు జగన్ పరీక్ష!



సంప్రదాయ రాజకీయాలు చేసేవారు ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు గతంలో చేసిన తప్పులను సమీక్షించుకుంటారు. అటువంటి తప్పులు పునరావృతం కానివ్వబోమని భరోసా కల్పిస్తూ ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనడానికి ప్రయత్నిస్తారు. జగన్ రెడ్డి మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి రాజకీయాలు అంచనాలకు అందవు. అడుగడుగునా వంచన ఉంటుంది. ప్రజలు ఆ విషయం తెలుసుకొనే లోపే ఆయన మరో అస్త్రాన్ని జనం మీదకు వదులుతారు. జగన్ మనసులో ఏముందో తెలియక, మావిగన్‌ను ఎలా సమర్థించాలో తెలియక ఆయన పార్టీ నాయకులు సతమతమవుతున్నారు. మూర్ఖంగా మాత్రమే మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారని భావించలేము. దీని వెనుక కచ్చితంగా కుట్ర దాగి ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50 నుంచి 60 వేల కోట్ల రూపాయలతో రాజధానిలో నిర్మాణాలు జరుగుతున్నాయి. మరో ఏడాదిలో నిర్మాణాలు పూర్తవుతాయి. ఈ దశలో మావిగన్ అని ప్రకటించడమే వింత అని అనుకుంటే, ఇప్పుడు మళ్లీ విజయవాడ చాలదా? అని అంటున్నారు. రాజధానితో ఒక మాజీ ముఖ్యమంత్రి ఇంతలా పరాచికాలు ఆడటం ఏమిటి? కూటమి సమష్టిగా ఉన్నంత వరకు తన పప్పులు ఉడకవని గ్రహించిన జగన్ రెడ్డి ఇప్పుడు కూటమికి అండగా ఉంటున్న వర్గాలను దూరం చేసే పనిలో బిజీగా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మధ్య విభేదాలు సృష్టించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో... ఇప్పుడు ఓటర్లలో చీలిక తెచ్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. జగన్ రెడ్డి భావిస్తున్నట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేవలం కులం-మతం కోసమే బతుకుతారని భావించలేం. అలా అయితే 2024 ఎన్నికల్లో కుల మతాలకు అతీతంగా కూటమికి మద్దతు ప్రకటించి ఉండేవారు కారు. రాజకీయ పార్టీలకంటే ఓటర్లు ఎక్కువ విజ్ఞతతో వ్యవహరిస్తారని అనేక ఎన్నికలు రుజువు చేశాయి. ంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల విజ్ఞతకు పరీక్ష పెడుతూనే ఉన్నారు. ప్రజల బలహీనతలను ఔపోసనపట్టిన ఆయన, అందుకు తగ్గట్టుగా రాజకీయ ఎత్తుగడలు వేస్తూ పనిలో పనిగా ఆ ప్రజలకే పరీక్ష పెడుతున్నారు. జగన్‌రెడ్డి మొదటి నుంచీ సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగానే అడుగులు వేస్తున్నారు. తండ్రి రాజశేఖరరెడ్డి మరణానంతరం ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడిన ఆయన కాంగ్రెస్ పార్టీతో విభేదించి... సొంత పార్టీ ఏర్పాటు చేసుకొని కులం--మతం ప్రాతిపదికన సొంత ఓటు బ్యాంకును కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఒక్క చాన్స్ అంటూ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత తనదైన శైలిలో పరిపాలించి... 2024 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయినప్పటికీ తను ఎంచుకున్న మార్గాన్ని మాత్రం విడిచిపెట్టడం లేదు. అవినీతి కేసులలో విచారణ ఎదుర్కొంటున్న తనను ముఖ్యమంత్రిని చేసిన ప్రజల బలహీనతలను గుర్తించిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఓడిపోయిన తర్వాత కూడా ప్రజల ఆ బలహీనతలనే నమ్ముకున్నారు. అర్ధసత్యాలు, అసత్యాలతో ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా విడదీసి అధికారంలోకి వచ్చిన తాను... మళ్లీ అదే బాటలో అధికారంలోకి రాకపోతానా అని నమ్ముతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తన చర్యలను ఎవరు ఎంతగా విమర్శించినా 40శాతం ఓట్లు పొందగలిగిన తాను ప్రజలను మరింతగా విడదీయగలిగితే 2029లో తిరిగి అధికారంలోకి రాకపోతానా అన్న ధీమాతో ఉన్నట్టు కనిపిస్తోంది. సంప్రదాయ రాజకీయాలు చేసేవారు ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు గతంలో చేసిన తప్పులను సమీక్షించుకుంటారు. అటువంటి తప్పులు పునరావృతం కానివ్వబోమని భరోసా కల్పిస్తూ ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనడానికి ప్రయత్నిస్తారు. జగన్‌రెడ్డి మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత రెండంటే రెండు నెలలు మాత్రమే మౌనంగా ఉండి... ఆ తర్వాత ప్రజలను విడగొట్టే విధానం అమలు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు కొత్తగా నరుకుతాం--చంపుతాం అని రప్పా రప్పా నినాదాన్ని అందుకొని ప్రజలను కూడా భయపెట్టడానికి వెనుకాడటం లేదు.

**-మావిగన్ అజెండా...**

అమరావతిలో రాజధాని ఏర్పాటు చేయడానికి మొదటి నుంచీ విముఖంగా ఉన్న జగన్‌రెడ్డి, తాజాగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అజెండా కూడా మావిగన్ అని కుండబద్దలు కొట్టారు. మావిగన్ అనే పేరే ఎబ్బెట్టుగా ఉందని పలువురు అభిప్రాయపడినప్పటికీ జగన్‌రెడ్డి అదే పాట పాడటమే కాకుండా అమరావతి కావాలనుకొనేవారు తెలుగుదేశం పార్టీకి, మావిగన్ కావాలనుకొనేవారు వైసీపీకి ఓటువేస్తారని ప్రకటించారు. సంప్రదాయ రాజకీయాలు చేసేవారు ఇలాంటి ప్రకటనలు చేయరు. "పద్ధతీపాడూ లేకుండా మచిలీపట్నం నుంచి గుంటూరు దాకా ప్రధాన రహదారి వెంట రాజధానిని ఏర్పాటు చేయడమేమిటి? రహదారి పక్కన డాబాలు ఉన్నట్టుగా ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయా?" అని విజ్ఞులు ఈసడించుకుంటున్న విషయం తెలిసి కూడా జగన్‌రెడ్డి మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారంటే అది సాహసమో, దుస్సాహసమో తెలియని పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజధానిని నిర్మించుకోవడం కంటే కులం--మతం ముఖ్యమని జగన్‌రెడ్డి బలంగా నమ్ముతున్నట్టు ఉంది. ఈ నమ్మకంతోనే అధికారంలోకి వచ్చిన తర్వాత... అప్పటికే రాజధానిగా ప్రకటించిన అమరావతిలో నిర్మాణాలు నిలిపివేసి మూడు రాజధానులు అని ప్రకటించారు. ఇప్పుడు అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ కేంద్రం పార్లమెంటులో చట్టం చేసినా ఖాతరు చేయకుండా మావిగన్ అనే ప్రతిపాదనను తెర మీదకు తెచ్చారు. జగన్‌రెడ్డి రాజకీయాలు అంచనాలకు అందవు. అడుగడుగునా వంచన ఉంటుంది. ప్రజలు ఆ విషయం తెలుసుకొనే లోపే ఆయన మరో అస్త్రాన్ని జనం మీదకు వదులుతారు. 2019 వరకు అమరావతిపై చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడంతో జగన్‌రెడ్డిలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. అయితే, ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు తత్వం బోధపడింది. ఈ కారణంగానే విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించినా 2024 ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు కూడా వైసీపీని తుక్కు తుక్కుగా ఓడించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నంలోకి పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. అక్కడ అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఉత్తరాంధ్ర ప్రజలు సహజంగానే ఈ పరిణామాల పట్ల సంతోషంగా ఉన్నారు. అయినప్పటికీ ఇప్పుడు విశాఖను కూడా కాదని మావిగన్ పేరిట రాజధాని ఏర్పాటవుతుందని జగన్ ప్రకటించడంలోని ఆంతర్యం వైసీపీ నాయకులకే అంతుపట్టడం లేదు. మావిగన్ అనే మాట తొలుత జగన్ నోటి నుంచి వెలువడినప్పుడు ఆయన వెటకారంగా ఆ మాట అని ఉంటారని అందరూ భావించారు. అయితే, రాజకీయ పరిశీలకుల అంచనాలకు భిన్నంగా ఆయన అదే మాటకు కట్టుబడి ఉండటమే కాకుండా ఇప్పుడు ఏకంగా మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారు. ఇలా ప్రకటించడం ఆత్మహత్యా సదృశం అని వైసీపీకి చెందిన పలువురు అభిప్రాయపడుతున్నప్పటికీ జగన్‌రెడ్డి లెక్క చేయడం లేదంటే ఆయన మనసులో మరేదో కుట్ర దాగి ఉందని భావించాలి. ఆయన మనసులో ఏముందో తెలియక, మావిగన్‌ను ఎలా సమర్థించాలో తెలియక ఆయన పార్టీ నాయకులు సతమతమవుతున్నారు. మూర్ఖంగా మాత్రమే మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారని భావించలేము. దీని వెనుక కచ్చితంగా కుట్ర దాగి ఉంటుంది. అయితే, గతంలో అమరావతికి వ్యతిరేకంగా జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయిన ప్రజలు మళ్లీ ఇప్పుడు మావిగన్ ప్రచారాన్ని నమ్మి మోసపోతారా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

**-తేలిగ్గా తీసుకోలేం...**

మావిగన్ అనే పదమే వినడానికి ఎబ్బెట్టుగా ఉంది. ఈ పేరును ప్రజలు కూడా ఎగతాళి చేస్తున్నారు. దీనిపై ట్రోలింగ్ కూడా బాగానే జరిగింది. అయినా జగన్‌రెడ్డి దాన్నే పట్టుకొని వేలాడుతున్నారంటే ఏదో కుట్ర దాగి ఉండకపోతుందా అన్న అనుమానాలు సహజంగానే తలెత్తుతున్నాయి. మావిగన్ ప్రతిపాదన చేసిన జగన్‌రెడ్డిని మతిస్థిమితం లేని వ్యక్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించినప్పటికీ... అలా తేలిగ్గా తీసిపారేయలేం. కుట్రలు, కుయుక్తులు జగన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య కనుక ఏదో కుట్రపూరిత ఆలోచన లేకుండా ఆయన ఇలాంటి అజెండాను ఎత్తుకుంటారని ఎలా అనుకోగలం? మామూలుగా అయితే ఇలాంటి చెత్త ప్రతిపాదన చేసినవాళ్లు రాజకీయంగా నష్టపోతారు. ప్రజలు కూడా ఏవగించుకుంటారు. జగన్‌రెడ్డి అదృష్టమో, రాష్ట్రం చేసుకున్న దురదృష్టమో తెలియదుగానీ మావిగన్‌లాంటి చెత్త ప్రతిపాదనను బలపరుస్తున్నవారు కూడా రాష్ట్రంలో ఉన్నారు. జగన్‌రెడ్డిని అభిమానించే అంధ భక్తులు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో వివిధ ముసుగులు వేసుకొని ఆయనకు మద్దతు ఇస్తున్నవారు మావిగన్‌ను విమర్శించడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రజల బలహీనతను ఔపోసన పట్టినందువల్లనే జగన్‌రెడ్డి ఇలాంటి విచిత్ర ప్రతిపాదన చేసి కూడా ప్రజల్లో తిరగగలుగుతున్నారు. రాష్ట్ర ప్రజలకు రాజధాని కంటే కులం--మతం మాత్రమే ముఖ్యమని జగన్‌రెడ్డి గుర్తించినందునే ఈ దుస్సాహసానికి పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50 నుంచి 60 వేల కోట్ల రూపాయలతో రాజధానిలో నిర్మాణాలు జరుగుతున్నాయి. మరో ఏడాదిలో నిర్మాణాలు పూర్తవుతాయి. ఈ దశలో మావిగన్ అని ప్రకటించడమే వింత అని అనుకుంటే, ఇప్పుడు మళ్లీ విజయవాడ చాలదా? అని అంటున్నారు. రాజధానితో ఒక మాజీ ముఖ్యమంత్రి ఇంతలా పరాచికాలు ఆడటం ఏమిటి? మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న వ్యక్తి ఇంత అపసవ్యంగా ఆలోచించడం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే జగన్‌రెడ్డిది అంతుపట్టని మనస్తత్వం అని సమాధానం చెప్పుకోవాలి. అయితే, ఇది తమ విజ్ఞతకు జగన్‌రెడ్డి పెడుతున్న పరీక్ష అని ప్రజలు గ్రహించగలుగుతున్నారా? అన్నదే ఇప్పుడు మౌలికమైన ప్రశ్న. జగన్‌రెడ్డి ఆడుతున్న ఈ వికృత క్రీడకు అడ్డుకట్ట వేయగల శక్తి ప్రజలకు మాత్రమే ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞత లేదని భావించలేం. విజ్ఞత కలవారు కనుకనే 2019లో మోసపోయామని గ్రహించి 2024లో జగన్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించారు. అయినా ప్రజల వివేకాన్ని గుర్తించడానికి జగన్‌రెడ్డి నిరాకరిస్తున్నారు. 2024 ఎన్నికల్లో కూడా 40శాతం ఓట్లు తనకు రావడమే జగన్‌రెడ్డి ధీమాకు కారణం కావొచ్చు. ఈ ఓటు బ్యాంకు చెక్కుచెదరదనీ, దీనికి ప్రభుత్వ వ్యతిరేకత తోడైతే అధికారంలోకి రాకపోతామా? అన్న ధీమాతోనే జగన్‌రెడ్డి మావిగన్ వంటి దిక్కుమాలిన ప్రతిపాదనను చేసి ఉండవచ్చు. అయితే, ప్రజల విజ్ఞతను తక్కువ అంచనా వేసిన ఏ రాజకీయ నాయకుడూ బాగుపడిన దాఖలాలు లేవు. బటన్లు నొక్కితే చాలు ఓట్లు రాలతాయని భావించడం వల్లనే కదా 2024లో జగన్ దారుణంగా ఓడిపోయారు?

**-కులం చుట్టూ...**

రాజధాని అనేది రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉంటుంది, ఉండాలి కూడా! అలా అభివృద్ధి చెందిన నగరాలు రాజధానులుగా ఉన్న రాష్ట్రాలే ధనిక రాష్ట్రాలుగా పేరొందిన విషయం విస్మరించకూడదు. అలా కాకుండా మావిగన్ వంటి తుగ్లక్ ఆలోచనలు చేసే వారిని ప్రజలు ఆదరిస్తారని భావించలేం. 2029 ఎన్నికల వరకు జగన్‌రెడ్డి ఇదే మావిగన్ ప్రతిపాదనకు కట్టుబడి ఉండాలని కోరుకుందాం. జగన్‌రెడ్డి మాటలు, చేష్టలు కొన్ని సందర్భాలలో నవ్వు తెప్పిస్తాయి. అంతమాత్రాన ఆయనను పిచ్చివాడు అనుకుంటే పప్పులో కాలేసినట్టే. జగన్‌రెడ్డి అంటేనే ఒక కపట నాటక సూత్రధారి. తాను అమలుచేస్తున్న, చేయాలనుకుంటున్న కుట్రలు, కుతంత్రాలను రాజకీయ ప్రత్యర్థులకు అలవోకగా ఆపాదిస్తుంటారు. మతిస్థిమితం లేని వాడితో రాజకీయం చేయాల్సి వస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారుగానీ, జగన్‌రెడ్డికి మతిస్థిమితం లేదనుకుంటే అంతకు మించిన అవివేకం ఉండదు. నేర రాజకీయాలతోపాటు వంచనతో కూడిన రాజకీయాలు చేయడంలో జగన్‌రెడ్డిని మించినవారు తెలుగునాట ఇప్పుడు లేరు. కుల, మత, ప్రాంతాల వారీగా ప్రజలను విభజించి 2019 ఎన్నికల్లో లబ్ధి పొందిన జగన్‌రెడ్డి మళ్లీ మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకోకుండా ఎందుకుంటారు? అది చేస్తాం, ఇది చేస్తాం... అని ప్రజలను నమ్మించడం కష్టం కనుక వచ్చే ఎన్నికల్లో కూడా ఆయన ఇదే బాటను ఎంచుకుంటారు.

# ఘనంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం

-స్మరణతో పాటుగా ఆచరణలో కూడా ముందుండాలి

-బడుగు బలహీన వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు

-రాధ వెంకటేశ్వర్లు, కుంగ్ ఫూ, బ్లాక్ బెల్ట్, ఉగాది పురస్కార గ్రహీత ఈశ్వరమ్మ సాహిత్య పీఠం

హంసకలం వార్త



జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాధ వెంకటేశ్వర్లు కుంగ్ ఫూ, బ్లాక్ బెల్ట్, ఉగాది పురస్కార గ్రహీత ఈశ్వరమ్మ సాహిత్య పీఠం పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిక్కీ కోఆర్డినేటర్ శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు: మంత్రి జూపల్లి

-ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మంత్రి

హంసకలం వార్త



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియజేసినారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డుకు సంబంధించిన రేణుక రామ నరసింహకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషాతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దంపతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజే స్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్ కుడికిల్ల సర్పంచ్ రఘుపతిరావు, తొమ్మిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిన్, కృష్ణ, మస్తాన్, అహ్మద్, జంబులు, షాకీర్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు

# చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

-నలుగురు మృతి,ఒకరికి తీవ్ర గాయాలు

-ఘటనాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

-మృతులు కాకినాడకు చెందిన వారిగా గుర్తింపు

హంసకలం వార్త

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా,మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న ఏపీ-09-సీఆర్-0010 నంబర్ గల వెర్నా కారును వెనుక నుంచి వస్తున్న ఓడి-18-క్యూ-6786 నంబర్ గల అర్షియా ట్రావెల్స్ బస్సు వేగంగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ లో ఉంటున్న కాకినాడకు చెందిన కట్ట శ్రీకర్ ప్రసాద్ (62) ఫిల్మ్ ఎడిటర్,మాలిరెడ్డి విజయలక్ష్మి (40) గృహిణి,మాలిరెడ్డి శ్రియా (17),9వ తరగతి విద్యార్థిని,మాలిరెడ్డి ప్రభవ్ (12),7వ తరగతి విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందారు.అదే కారులో ప్రయాణిస్తున్న మాలిరెడ్డి వీర వెంకట నాగ వరప్రసాద్ బాబు (45),బ్యాంక్ మేనేజర్ తీవ్రంగా గాయపడగా,వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానిక సీఐతో పాటు సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.పూర్తి వివరాలతో నివేదికను తక్షణమే సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా



పాటించాలని,అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్ మరియు సురక్షిత దూరం పాటించకపోవడం వంటి కారణాలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, అప్రమత్తంగా ప్రయాణించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆర్థిక క్రమశిక్షణతోనే తెలంగాణ అభివృద్ధి

-ఆదాయ పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

-చింతల నిర్మల రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్,తెలంగాణ.

హంసకలం వార్త

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసి,తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే ఆర్థిక క్రమశిక్షణే ప్రధాన ఆధారం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ఆదాయ సమీకరణపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి అన్ని శాఖలకు కీలక దిశానిర్దేశం చేశారని ఆమె తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను ప్రతి శాఖ తప్పనిసరిగా సాధించేందుకు కృషి చేయాలని,శాఖల పనితీరు,సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలని సీఎం అధికారులను ఆదేశించారని వివరించారు. అలాగే ప్రజలకు ఉపయోగపడే పెండింగ్ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి సూచించారని చింతల నిర్మల రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆదాయ వనరులను పెంచడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని,ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేకుండా ఉండాలంటే ఆదాయ సమీకరణ అత్యంత కీలకమని,అదే రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాది అవుతుందని ఆమె అన్నారు. పారదర్శక పాలన, క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ ద్వారానే తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చింతల నిర్మల రెడ్డి వెల్లడించారు.ఆర్థిక క్రమశిక్షణ, సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ,అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యత అనే మూడు అంశాలతో ప్రభుత్వం ముందుకు సాగడం రాష్ట్ర భవిష్యత్తుకు




ఎంతో మేలు చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూ వికేంద్రీకరణే దేశాభివృద్ధికి పునాది

-భూ సీలింగ్ చట్టాల సమీక్షతో భూమిలేని పేదలకు హక్కులు కల్పించాలి

-కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

-నాటి క్విట్ ఇండియా స్పూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా " జైల్ భరో "

-ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపు




హంసకలం వార్త

భూ వికేంద్రీకరణే దేశాభివృద్ధికి పునాదని,భూ సీలింగ్ చట్టాల సమీక్షతో భూమిలేని పేదలకు హక్కులు కల్పించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ జరగాలని, కౌలుదారులకు హక్కులు కల్పించాలని,జి రామ్ జి చట్టం రద్దు చేయాలని,పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని,నాలుగు లేబర్ కొడ్ల రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, కార్పొరేట్ దోపిడీని అరికట్టాలని, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న " జైల్ భరో " కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు,కార్మికులు,రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వంలో చారిత్రక పోరాటాన్ని సాగించారని తెలిపారు. ఆ పోరాటం వల్ల భూ సంస్కరణలపై చర్చ ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ భూమి కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండడం ఆందోళనకరమన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న భూ గరిష్ట పరిమితి (ల్యాండ్ సీలింగ్) చట్టాలను సమూలంగా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో సాగునీటి వసతులు లేని పరిస్థితుల్లో ఒక కుటుంబానికి పెద్ద ఎత్తున భూమి కలిగి ఉండేందుకు అవకాశం కల్పించారని,అయితే ఇప్పుడు ప్రాజెక్టులు,సాగునీటి సదుపాయాలు పెరిగిన పరిస్థితుల్లో అదే విధానాన్ని కొనసాగించడం సమంజసం కాదన్నారు. అసైన్‌మెంట్ భూములను సాగు చేస్తున్న వారికి పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కౌలుదారులకు కూడా రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.దేశ ఆర్థికాభివృద్ధి భారీ నగరాల నిర్మాణంతో కాకుండా ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు.అందుకు భూ వికేంద్రీకరణ తప్పనిసరి అని అన్నారు.ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆగస్టు 10న " జైల్ భరో " కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్పొరేట్ సంస్థలు దేశ సహజ వనరులను క్రమంగా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయని విమర్శించారు.ఒకప్పుడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోచుకెళ్లిందని, నేడు స్వదేశీ పేరుతో పనిచేస్తున్న పెద్ద కార్పొరేట్ సంస్థలు విదేశీ పెట్టుబడిదారులతో కలిసి అదే తరహా దోపిడీని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సుమారు 40 లక్షల మంది క్రియాశీల జాబ్ కార్డు కలిగిన కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి కల్పించేందుకు కనీసం రూ.5,000 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరారు.కేంద్రం అమలు చేస్తున్న ఆన్‌లైన్ హాజరు, రోజుకు రెండుసార్లు హాజరు నమోదు వంటి నిబంధనలు కార్మికులకు ఇబ్బందికరంగా మారాయని వాటిని వెంటనె ఉపసంహరి ంచాలన్నారు. గ్రామాలను కేవలం కాగితాలపై పట్టణాలుగా ప్రకటిస్తూ తగిన మౌలిక వసతులు కల్పించడం లేదని ఆయన విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రజలు ఉపాధి హామీ పథకం వంటి కీలక సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను కోల్పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసే చర్యలు నూతన విద్యా విధానంలో భాగమేనని తెలిపారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నట్లు కనిపించినప్పటికీ అమలులో మాత్రం అదే విధానాలను అనుసరిస్తున్నారని వారు ఆరోపించారు.కార్మికుల పని గంటల పెంపు,అసైన్‌మెంట్ భూముల అంశం వంటి నిర్ణయాలు కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు.రిజర్వేషన్లు,దళితులు,గిరిజనుల హక్కుల అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపాలని ఆయన కోరారు.అలాగే వ్యవసాయ కార్మికులపై ప్రభావం చూపే 'క్రాప్ హాలిడే' విధానాన్ని పునఃపరిశీలించి ఆ రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమి,ఉపాధి,విద్య,సామాజిక న్యాయం,రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలందరినీ సంఘటితం చేస్తూ ఆగస్టు 10న నిర్వహించే 'జైల్ భరో ' కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య,కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు పాల్గొన్నారు.

హంస కలం వార్త HAMSA KALAM VARTA
సోమవారం 06 జూలై 2026

# ఎక్సైజ్ శాఖలో.. మామూళ్లే

-జిల్లా ఆబ్కారీలో అక్రమాల ఆరోపణలపై చర్చ
-ఎసిబీ దాడులతో వెలుగులోకి వచ్చిన అక్రమాస్తుల వ్యవహారం
-సోషల్ మీడియాలో వైరల్ అయిన మామూళ్ల చిట్టాపై తీవ్ర చర్చ
-కల్లు డిపోలు, వైన్సులు, బెల్ట్‌షాపుల నుంచి నెలవారీ వసూళ్ల ఆరోపణలు
-కల్తీ కల్లు నియంత్రణలో అధికారుల వైఖరిపై విమర్శలు
-సౌమ్య ఘటన తర్వాత బదిలీలు.. ఆరోపణలు
ఎదుర్కొన్న అధికారులపై ప్రశ్నలు
-కొత్త అధికారుల రాకతో శాఖలో మార్పు వస్తుందా అనే ఆసక్తి




హంసకలం వార్త


ప్రభుత్వ ఉద్యోగం ప్రజాసేవకు ప్రతీకగా ఉండాల్సి ఉండగా, కొందరు అధికారులు అక్రమార్జనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా నిజామాబాద్ ఆబ్కారీ సూపరింటెండెంట్‌పై అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన ఆదాయానికి మించిన ఆస్తుల కేసు జిల్లాలో చర్చనీయా ంశంగా మారింది. సోదాల్లో భారీ మొత్తంలో ఆస్తులు బయటపడినట్లు వెలువడిన సమాచారం ఎక్సైజ్ శాఖ పనితీరుపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే జిల్లాలో ఈ శాఖపై అనేక విమర్శలు ఉండగా, తాజా పరిణామాలు వాటికి మరింత బలం చేకూర్చినట్లయ్యాయి. అధికారిక వ్యవస్థలో పారదర్శకత ఎంత మేర ఉందన్న అంశంపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక అధికారి వ్యవహారం మాత్రమేనా, లేక వ్యవస్థాగత సమస్యనా అన్న చర్చ కూడా ప్రారంభమైంది. నిజామాబాద్ డివిజన్‌లో కల్లు డిపోలు, కల్లు భట్టీలు, వైన్సులు, బెల్ట్‌షాపుల నుంచి నెల నెలా మామూళ్లు వసూలవుతున్నాయంటూ సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన వివరాలు సంచలనంగా మారాయి. ఆ జాబితాలో పేర్కొన్న వసూళ్లపై అధికారిక ధ్రువీకరణ లేకపోయినా, ప్రజల్లో అనుమానాలకు తావిచ్చాయి. ముఖ్యంగా ఒక సీఐ స్థాయి అధికారి వద్ద కే నెలకు లక్షల్లో మామూళ్లు చేరుతున్నాయనే ప్రచారం తీవ్ర చర్చకు దారితీసింది. కల్లు డిపోలు, వైన్సులు, పర్మిట్ రూములు, బెల్ట్ షాపుల నిర్వాహకుల నుంచి క్రమం తప్పకుండా వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.
?నిజామాబాద్ డివిజన్ మామూళ్ల చిట్టా ?వినిపిస్తున్నాయి. అలాంటి చెల్లింపులు చేయని వారిపై కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెడతారనే ఆరోపణలు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

-కల్తీ కల్లు, మద్యం సిండికేట్‌లపై ప్రశ్నలు

?ఆల్ప్రజోలామ్ వంటి రసాయనాలు కలిపి కృత్రిమంగా తయారుచేస్తున్న కల్తీ కల్లు అంశంలోనూ ఎక్సైజ్ శాఖ తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఇలాంటి వ్యవహారాల్లో తనిఖీలు, దాడులు ఆశించిన స్థాయిలో జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు మద్యం విక్రయాల్లో సిండికేట్ ప్రభావం పెరిగిందనే ప్రచారం కొనసాగుతోంది. కొన్ని దుకాణాల నుంచే బెల్ట్‌షాపులకు సరఫరా జరిగేలా అనధికారిక నిబంధనలు అమలవుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరిమితికి మించి విక్రయాలు జరుగుతున్నాయి. ఈఎస్ పై ఏసీబీ సోదాల అనంతరం అందరి దృష్టి నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పై పడింది.దీంతో ముందస్తుగా నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ పి.స్వప్న వ్యక్తిగత సెలవుపై వెళ్లారు. ఈ సోషల్ మీడియాలో వసూళ్ల చిత్త బహిర్గతం కావడం తో తిరిగి సెలవుల్లో వెళ్ళారు. కాగా, ఇటీవల ఎక్సైజ్ సూపరిం టెండెంట్ కొయ్యారపు మల్లారెడ్డి ఆదాయానికి మించి ఆస్తుల కేసులో పట్టుబడడం, ఎక్సైజ్ అధికారులపై ఆర్థిక ఆరోపణలు రావడం ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ సెలవుపై వెళ్లడం ఎక్సైజ్ వర్గాల్లో చర్చనీయాంశం అయింది.

# దేశవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరిక...!

-తెలంగాణకు అతి భారీ
వర్షాల సూచన



హంసకలం వార్త

దేశంలోని పలు రాష్ట్రాల్లో బలమైన అల్పపీడనం ప్రభావంతో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.ముఖ్యంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం..గుజరాత్, కొంకణ్-గోవా,మధ్య మహారాష్ట్ర, ఒడిశా,పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 7 నుంచి 20 సెంటీమీటర్ల వరకు అతి భారీ వర్షాలు,కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,అలాగే తీర కర్ణాటక,తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,తూర్పు రాజస్థాన్, తెలంగాణ,విదర్భ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.ఇక అండమాన్-నికోబార్ దీవులు, అస్సాం-మేఘాలయ,కోస్తా ఆంధ్రప్రదేశ్,గంగా పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్,అంతర్గత కర్ణాటక,కేరళ-మాహె,మరాఠ్వాడా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తమిళనాడు- పుదుచ్చేరి కరైకల్, ఉత్తరాఖండ్, పశ్చిమ రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.కర్ణాటక,లక్షద్వీప్,రాయలసీమ ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ప్రజలు అనవసర ప్రయాణాలు చేయకుండా ఉండాలని,నదులు,వాగులు, చెరువుల సమీప ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాల సమయంలో విద్యుత్ తీగలు,నీటితో నిండిన లోతట్టు ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

-రాష్ట్రంలోనే అత్యధిక మహిళా సంఘ భవనాలు
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే

హంసకలం వార్త



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, మహిళా సాధికారతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలం ఆకుల కొండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అశోక్ ఫారం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో మహిళా సంఘ భవనం నిర్మాణానికి, రూ.5 లక్షల వ్యయంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కొండూర్ గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళా సంఘాలకు శాశ్వత వసతులు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తుండగా, రాష్ట్రంలోనే అత్యధికంగా 132 మహిళా సంఘ భవనాలు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నిర్మాణం జరుగుతుండటం గర్వకారణమని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రతి గ్రామానికి అభివృద్ధి పనులు తీసుకెళ్లి ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మహిళా సంఘ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మహిళల స్వయం ఉపాధి, స్వావలంబన, ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘ భవనాలు కేంద్రాలుగా మారనున్నాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రేడ్ పార్టీ మండల అధ్యక్షులు జనార్ధన్, పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, కార్పొరేటేటర్ అగ్గు భోజన్న, ఉమ్మాజి నరేష్, కుమార్ రెడ్డి, మోహన్, హన్మండ్లు, రాజు, కిరణ్, భాస్కర్ రెడ్డి ,నాశెట్టి సుమన్ కుమార్, రాజలింగం, స్థానిక సర్పంచ్ శారద-సంతోష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

-ధానూ నాయక్ నంగారా ఉత్సవాలు
జయప్రదం చేయండి
-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

హంసకలం వార్త




తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4 వ మహాసభలు జరుగుతున్న సందర్భంగా ధానూ నాయక్ నంగారా ఉత్సవాలు హైదరాబాద్ పాత నగరంలోని సంతోష్ నగర్ లో 2026 సెప్టెంబర్ 27,28 తేదీలలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఆదివారం మలక్ పేట్ లోని ఫెర్న్ హిల్స్ స్కూల్,టివి టవర్ వెనుక ఆహ్వాన సంఘం సమావేశాన్ని ఎం ధర్మనాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, ప్రొ.శంకర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్,ఆవాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు,రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి శోభన్ నాయక్,పీర్యా నాయక్,ఎం.బాలు నాయక్, రాంకుమార్ నాయక్,ఆంగోత్ కృష్ణా నాయక్,భూక్యా వీరభద్రం, గూగులోత్ భీమా సాహెబ్,ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు,వివిధ జిల్లాల నుంచి నాయకులు ఉద్యోగులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరిస్తున్న క్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధానూ నాయక్ పేరు మీద నంగారా ఉత్సవాలు నిర్వహించడం చాలా మంచి పరిణామన్నారు.లంబాడి గిరిజనుల సంస్కృతి ఎంతో ఉన్నతమైందని వాటిని చాటి చెప్పేలా జరపాలన్నారు.గిరిజన సంఘానికి ఎంతో చరిత్ర ఉన్నదని గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత ఈ సంఘానికి ఉందని కొనియాడారు.భూమి కోసం భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంపిణీ చేశారని అంతటి వారసత్వాన్ని ఉనికిపుచ్చుకున్న ధానూ నాయక్ త్యాగాలు భావితరాలకు స్పూర్తిదాయకమన్నారు. కేంద్రంలో బిజెపి గిరిజన హక్కులను కాలరాస్తూ వారి సంస్కృతిపై దాడి చేస్తుందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన 15 రకాల గిరిజన హామీలను అమలు చేస్తామని ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు.ప్రతి గిరిజనకు కుటుంబానికి 12 లక్షలు ప్రతి గిరిజన తండా,గూడెం పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను ఏర్పాటు చేస్తామన్న హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఆర్.శ్రీరాం నాయక్ మాట్లాడుతూ...హైదరాబాద్ పాత నగరంలో గిరిజన సంఘం మహాసభలు ధానూ నాయక్ నంగారా ఉత్సవాలు జరపడం ఇదే మొదటి సారని అన్నారు.గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరిగే ఉత్సవాలను జయప్రదం కోసం రాష్ట్రంలోని గిరిజన కళాకారులు, కళాబృందాలను ఆహ్వానిస్తున్నామని అన్నారు. గిరిజనుల పండగలాగా జరపాలని లక్ష్యంతో జరుగుతున్న ఈ మహాసభల ఉత్సవాల జయప్రదానికి గిరిజన ఉద్యోగులు, మేధావులు,శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.1999 లో ఆవిర్భవించిన గిరిజన సంఘం గత 27 సంవత్సరాలుగా రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ అనేక విజయాలను సాధించిందన్నారు.

-ఆహ్వాన సంఘం ఏర్పాటు

చైర్మన్ గా డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా.రామచందర్ నాయక్,కో చైర్మన్ గా డిప్యూటీ డిసిపి ట్రాఫిక్ రాందాస్ తేజా, అధ్యక్షుడుగా మాజీ శాసనస భ్యులు జూలకంటి రంగారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఎం.బాలు నాయక్,కోశాధికారి రాంకుమార్, ఉపాధ్యక్షుడు ఆంగోత్ కృష్ణా నాయక్ లతో పాటు 250 మంది గిరిజన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,మేధావులతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు.

# విరసం సభలను అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య

-సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ

హంసకలం వార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ ఏజెంట్ గా వ్యవహరిస్తోందని సీపీఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..విప్లవ రచయితల సంఘం (విరసం) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూలై 5న సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్.వి.కే)లోని ఇండోర్ హాల్‌లో ఫాసిజం,అనే అంశంపై జరగాల్సిన సదస్సును పోలీసులు జరగకుండా అడ్డుకోవడం,హాల్ నిర్వాహ కులను హెచ్చరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పునరుద్దరణ అంశాన్ని విస్మరించి ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో స్వేచ్ఛ లేదని చెప్పిన కాంగ్రెస్ నేడు అధికారంలో ఉండి చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు.పాలకవర్గాల వర్గస్వభావం మారదని,అందరూ ఒకే చెట్టుకు కాసిన కాయలని పోటీ బడి నిరూపించుకుంటున్నారని ఏద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కొంతమ ంది మేధావులు, కళాకా రులు,రచయితలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్ని భ్రమలు ఉన్నాయని, అందుకే రేవంత్ రెడ్డి ఫాసిజం అంటే ఏమిటో నేడు ఆచరణలో చూపించాడని తెలిపారు.హాల్ లో




సమావేశాన్ని నిర్వహించుకునే హక్కును నిరాకరి ంచడం ఆర్టికల్ 19 కి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని,ఈ చర్యను అన్ని వర్గాల ప్రజలకు తీవ్రంగా ఖండించాలని అన్నారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ చర్యలను వేగవంతం చేశాడని,ప్రజల ఆస్తులను కొల్లగొట్టి కార్పొరేట్ కు దోచిపెడుతున్నాడని అన్నారు.ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ పరం చేస్తున్నడని తెలిపారు.మేధావులను రాజ ద్రోహం పేరుతో జైళ్లలో నిర్బంధిస్తూ, విప్లవకారులను హత్యలు చేస్తూ ఆదివాసీ, గిరిజన,దళిత,బహుజన, ముస్లిం ,మైనార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు న్నారన్నారు.ప్రజా చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ అనుకూల చట్టాలనూ అమల్లోకి తీస్తున్నారని,ఈ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనసరిస్తే భవిష్యత్ లో కాంగ్రెస్ పతనానికి కాంగ్రెస్సే కారణమని అన్నారు.ఈ సమావేశంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు,అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి, వేముల శంకర్,పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి బి.వి చారి తదితరులు మాట్లాడగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు నగేష్, ఎస్.భిక్షం, అయోధ్య, సత్తిరెడ్డి, బొంగరాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు

హంస కలం వార్త
HAMSA KALAM VARTA
సోమవారం 06 జూలై 2026

# రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ

-జిల్లాలో 1.81 లక్షల మందికిపైగా రైతులకు రూ.222.42 కోట్ల పెట్టుబడి సాయం
-అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందేలా ప్రత్యేక చర్యలు
-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

హంసకలం వార్త

వానాకాలం 2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద నిర్మల్ జిల్లాలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని నేరుగా జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 4వ తేదీ నాటికి జిల్లాలో 1,81,379 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.222.42 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. సాగు ప్రారంభ దశలోనే రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టేందుకు అవసరమైన ఆర్థిక చేయూత అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిధుల విడుదల కొనసాగుతోందని పేర్కొన్నారు. ముధోల్ నియోజకవర్గంలో 85,468 మంది రైతులకు రూ.118.34 కోట్లు, ఖానాపూర్ నియోజకవర్గంలో 62,632 మంది రైతులకు రూ.75.31 కోట్లు, నిర్మల్ నియోజకవర్గంలో 63,752 మంది రైతులకు రూ.69.37 కోట్లు వారి ఖాతాల్లో జమ అయినట్లు ఆయన వెల్లడించారు.అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణతో చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సాంకేతిక లేదా పరిపాలనా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# పుష్కరాల నాటికి ఆలయాలకు ప్రత్యేక శోభ

-ముఖ్యమంత్రి ముందుచూపుతో పుష్కర పనులు
-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హంసకలం వార్త

గోదావరి పుష్కరాలకు ముందే గోదావరి తీరంలోని ఆలయాలకు కొత్త శోభ తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలోని శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి పుష్కరాలకు ఏడాది ముందుగానే ఏర్పాట్లు చేయడానికి బడ్జెట్ లో నిధులు కేటాయించారని మంత్రి అన్నారు. గోదావరి తీరం వెంట బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి నియోజకవర్గానికి పుష్కర పనుల కోసం రూ.117 కోట్లు కేటాయించగా ఇందులో కోటిలింగాలలో పుష్కర ఘాట్ నిర్మాణానికి రూపాయలు 8 కోట్లు కోటిలింగాల నుండి పాశీగాం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 8 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించగా వెల్గటూర్ నుండి కోటిలింగాల వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ కొరకు రూ. 20 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాలతోపాటు రాజక్క పల్లి వద్ద మిని ట్యాంక్ బండ్ మాదిరిగా నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత..కోటిలింగాల గ్రామానికి చెందిన మంచి కట్ల మణితేజ ఇటీవల కుక్క కాటుకు గురై మరణించగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఈ సందర్భంగా మణితేజ కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన సింగం రాజేశ్వరి - తిరుపతి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.



# ఆహార కల్తీ,డ్రగ్స్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

-ఒకే గొడుగు కింద ఫుడ్ సేఫ్టీ,డ్రగ్ కంట్రోల్..
-గ్రేహౌండ్స్,ఆక్టోపస్ తరహా ప్రత్యేక దళాలు

హంసకలం వార్త

ప్రజలు తినే తిండి నుంచి వాడే మందు వరకు నాణ్యతపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝళిపించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఆహార కల్తీ,నకిలీ ఔషధాల బెడదకు చెక్ పెట్టేందుకు పరిపాలనా వ్యవస్థలోనే పెద్ద మార్పు తెచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.క్యాన్సర్‌తో పాటు కిడ్నీ,లివర్,గుండె సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు పెరగడానికి ఆహార కల్తీ ఒక ప్రధాన కారణమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న నేప థ్యంలో,ప్రజారోగ్యాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మక అంశంగా తీసుకుంది.ఇప్పటివరకు విడివిడిగా పనిచేస్తున్న ఆహార భద్రతా శాఖ,డ్రగ్ కంట్రోల్ శాఖలను ఒకే సంస్థగా విలీనం చేయాలని నిర్ణయి ంచింది.ఈ కొత్త సమగ్ర సంస్థ ఒకే ఉన్నతాధికారి,హెచ్ఓడీ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.ఈ విలీనం వెనుక ప్రభుత్వ ఉద్దేశం స్పష్టం.ఆహార పదార్థాల తయారీ నుంచి విక్రయం వరకు,ఔషధాల ఉత్పత్తి నుంచి పంపిణీ వరకు మొత్తం గొలుసుపై ఒకేసారి నిఘా పెట్టడం.ప్రస్తుతం రెండు శాఖల మధ్య సమన్వయ లోపం, బాధ్యతల పరస్పర తోపులాట వల్ల అనేక కేసులు నీరుగారిపో తున్నాయి.ఇకపై అలాంటి అంతరాలకు తావు ఉండదు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై వేగంగా,కఠినంగా చర్యలు తీసుకునేందుకు ఈ కొత్త వ్యవస్థ దోహదప డుతుందని అధికారులు చెబు తున్నారు. అమలును మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో అనుభవం ఉన్న గ్రేహౌండ్స్,నగర భద్రత కోసం పనిచేసే ఆక్టోపస్ బలగాల తరహాలో ఆహార,ఔషధ నియంత్రణకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయనున్నారు.ఈ దళాలు ఆకస్మిక తనిఖీలు, దాడులు,గోడౌన్లలో నిఘా,ఆన్‌లైన్ విక్రయాల పర్యవేక్షణ వంటి బాధ్యతలు చేపడ తాయి.కల్తీ ముఠాలు,నకిలీ మందుల మాఫియాపై వేటు వేయడానికి ఈ బలగాలకు పూర్తి స్థాయి అధికారాలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రజలకు నాణ్యమైన ఆహారం, సురక్షితమైన ఔషధాలు అందించడం తమ ప్రాథమిక బాధ్యత అని అధికారులు పేర్కొంటున్నారు.హోటళ్లు,ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు,మెడికల్ షాపులు,హోల్‌సేల్ మార్కెట్లపై ఇకపై మరింత కఠిన పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. కల్తీదారులకు ఇక ఉపేక్ష లేదనే సంకేతాలు ఇస్తున్నారు.త్వరలోనే ఈ ప్రతిపాదనలకు సంబంధించిన పరిపాలనా ఉత్తర్వులు జారీ కానున్నాయి.కార్యాచరణ విధానం ఖరారైన వెంటనే కొత్త వ్యవస్థ అమల్లోకి వస్తుంది.విలీనం వల్ల సిబ్బంది కొరత తీరడం,నిధుల సద్వినియోగం, సాంకేతికత వినియోగం పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అయితే ఈ నిర్ణయం కాగితాలపైనే ఆగిపోకుండా ,క్షేత్రస్థాయిలో ఎంత కఠినంగా అమలు అవుతుందనే దానిపై ప్రజల ఆశలు ఆధారపడి ఉన్నాయి. ఎందుకంటే ప్రజల పొట్టలోకి వెళ్లే ప్రతి మెతుకు, శరీరంలోకి వెళ్లే ప్రతి మాత్ర నాణ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది.ఆ బాధ్యతను ప్రభుత్వం ఇప్పుడు మరింత గట్టిగా భుజానికెత్తుకున్నట్లు కనిపిస్తుంది.




# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ తప్పనిసరి

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హంసకలం వార్త

పదేళ్లపాటు ఇరిగేషన్‌శాఖను బీఆర్ఎస్ నాశనం చేసిందని,బీఆర్ ఎస్ ఏది ముట్టుకుంటే అది నాశనమని, దోచుకోడానికే ప్రాజెక్టులు కట్టారని, రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేస్తే దాంట్లో కాళేశ్వరం తప్ప ఏం లేదని,కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేయాలని అడుగుతున్నారు.ప్రాజెక్టులు సరిగ్గా కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు' అని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐఎస్) బ్యారేజీల పరిస్థితిపై ఆదివారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పరిధిలోని బ్యారేజీల కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలంటే వాటిని శాస్త్రీయ పద్ధతిలో పునరుద్ధరించడం అత్యవసరమని మంత్రి స్పష్టం చేశారు.ఇంజనీరింగ్ ప్రమాణాలు, భద్రతా అంశాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు .రాజకీయ ప్రయోజనాల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంజనీరింగ్ భద్రత విషయంలో రాజీ పడిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.ఈ నేపథ్యంలో మూడు కాళేశ్వరం బ్యారేజీల పునాదులు బలహీనంగా ఉన్నాయని,వాటి నిర్మాణ నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను నిపుణుల కమిటీలు ఇప్పటికే పరిశీలిస ్తున్నాయని,వారి నివేదికల ఆధారంగా అవసరమైన పునరుద్ధరణ చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ప్రజల ప్రాణాలు,ప్రభుత్వ ఆస్తుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసా యానికి కీలకమైనవని,అందువల్ల వాటి భద్రత, పనితీరును దీర్ఘకాలిక దృష్టితో పరిశీలిస్తున్నామని చెప్పారు.శాశ్వత పరిష్కారం దిశగా శాస్త్రీయ ప్రమాణాలతోనే పునర్నిర్మాణం,మరమ్మతు పనులు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.




# రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం

-ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు
-రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి




హంసకలం వార్త

రాష్ట్రంలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. ఆదివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మండల కేంద్రంలో మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని,143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. అర్హులైన పెంకుటిల్లు ఉన్నవారికి,సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రేషన్ కార్డులు జారీ చేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 36 కోట్ల రూపాయలతో 56 కిలోమీటర్ల మేర రహదారులు, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 63 కోట్ల రూపాయల వ్యయంతో రహదారులు నిర్మించడం జరుగుతుందని, భీమారం మండల పరిధిలో 6 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అమృత్ 2.0 పథకం క్రింద ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంపై కొందరు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలలో ఆందోళనలు కలిగిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణలో వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని,1 కోటి 60 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి నిధులతో బైపాస్ రోడ్డు నిర్మించడం జరుగుతుందని, 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 20 షాపులలో పేద వ్యాపారస్తులకు ప్రాధాన్యత ఇచ్చి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...12 కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో చెన్నూర్ నియోజకవర్గంలో రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని గ్రామాలలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సి.సి. మురుగు కాలువలలో మ్యాజిక్ సోక్ ఫీట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, తద్వారా భూగర్భ జల శాతాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.డిఎంఎఫ్ టి,సిఎస్ ఆర్ నిధులతో భీమారంలో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైనారిటీ సంక్షేమ వసతి గృహంలో మధ్యాహ్న భోజనం విషయంలో ఏర్పడిన గందరగోళంలో ఎలాంటి వాస్తవం లేదని, కొంతమంది ఉద్దేశపూర్వకంగా పిల్లలతో అబద్ధాలు చెప్పించారని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యారంగంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు ఇతర ప్రభుత్వ సంబంధిత విద్యా సంస్థలలో ఈ సంవత్సరం నో అడ్మిషన్ బోర్డులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 3 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి ప ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యాసంస్థలలో సి.సి. కెమెరాల తో పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యార్థులకు 200 శాతం కాస్మోటిక్, 40 శాతం డైట్ చార్జీలు పెంచి అందించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాలలు,అదనపు తరగతి గదులు నిర్మించడం జరుగుతుందని, ఆర్.ఓ. ప్లాంట్లు ఏర్పాటుచేసి శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు నిర్మించుకున్న ఇంటిని జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...చెన్నూరు నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు మరో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో పెంకుటిల్లు లేకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండే విధంగా ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, పెంకుటిల్లు గల అర్జీదారులు చేసుకున్న దరఖాస్తును మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పరిశీలించి ఫోటోలు తీసుకుని అర్హత ప్రమాణాలు పరిశీలించి ఇల్లు కేటాయించాలని తెలిపారు.రాష్ట్రంలో ఇసుక మాఫియా అరికట్టడంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఏఐ హైరింగ్ జోరు



దేశీయ ఐటీ సేవల రంగంలో నియామకాల వేగం మందగించినప్పటికీ, కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాలకు డిమాండ్ మాత్రం వేగంగా పెరుగుతోంది. మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా తమ వ్యాపార నమునాలను పునర్ వ్యవస్థీక రిస్తుండటంతో ఏఐ నిపుణుల భర్తీకి కంపెనీలు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు నౌకరీ.కామ్ తన తాజా జాబ్‌సీక్ నివేదికలో వెల్లడించింది. జూన్ నెలలో ఐటీ రంగంలో మొత్తం నియమాకాలు వార్షిక ప్రాతిపదికన 3 శాతం తగ్గగా, ఏఐ సంబంధిత నియామకాలు 16 శాతం పెరిగినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా కంపెనీల ఉద్యోగ ప్రకటనల ఆధారంగా నౌకరీ.కామ్ ఈ నివేదికను రూపొందించింది. కాగా ఏఐ ఇప్పుడు అదనపు నైపుణ్యం మాత్రమే కాకుండా సంస్థలకు కీలక సామర్థ్యంగా మారుతుండటంతో భవిష్యత్‌లో ఈ ప్రత్యేక సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బందికి డిమాండ్ మరింత పెరిగే అవకాశముందని ఇన్ఫో ఎడ్జ్ (నౌకరీ మాతృ సంస్థ) సీఈఓ హితేష్ ఒబెరాయ్ తెలిపారు. దీర్ఘకాలంలో ఐటీ రంగంలో నియామకాలు మరింత మందగించే అవకాశముందని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పేర్కొంది. సంస్థల్లో సంప్రదాయ ఉద్యోగుల సంఖ్య, ఏఐ ఏజెంట్ల సంఖ్య దాదాపు సమాన స్థాయిని చేరుకునే దిశగా పరిశ్రమ కదులుతోందని టీసీఎస్ అభిప్రాయపడింది. ఏఐ డేటా సెంటర్లతో ఇంజనీర్లకు భారీ డిమాండ్: ఏఐ డేటా సెంటర్లు ఇతర మౌలిక వసతుల నిర్మాణం వేగం పుంజుకోవడంతో మెకానికల్, ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ వంటి కోర్ విభాగాలకూ భారీ డిమాండ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థలు, కూలింగ్ టెక్నాలజీ, థర్మల్ మేనేజ్‌మేంట్, డేటా సెంటర్ నిర్మాణ రూపకల్పనలో నైపుణ్యం కలిన ఇంజనీర్లను కంపెనీలు పెద్దఎత్తున నియమించుకుంటుండంతో ఈ విభాగాల్లో వేతనాలు గణనీయంగా పెరుగుతున్నాయి. అలాగే, ఏఐ రంగంలో ఉద్యోగ అవకాశాలు కేవలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకే పరిమితం కాకుండా విద్యుత్, శీతలీకరణ, పారిశ్రామిక మౌలిక సదుపాయాల రంగాలకు కూడా విస్తరిస్తున్నాయి. దేశంలో డేటా సెంటర్ల నిర్వహణ సామర్థ్యం 2025లో 1.6 గిగావాట్లు ఉండగా, ఇది 2030 నాటికి 5 గిగావాట్లకు పెరగనుందని అంచనా.


## టాటా ఈవీ కార్లపై భారీ డిస్కౌంట్లు.. జూలైలో రూ.3.35 లక్షల వరకు ఆఫర్లు!



దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్, తన ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) విక్రయాలను పెంచుకునే దిశగా జూలై నెలలో భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. విస్తరిస్తున్న ఈవీ మార్కెట్లో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే లక్ష్యంతో, ఎంపిక చేసిన మోడళ్లపై గరిష్ఠంగా రూ. 3.35 లక్షల వరకు ప్రయోజనాలను కల్పిస్తోంది. ఈ ఆఫర్లలో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపేజ్ ప్రయోజనాలు మరియు లాయల్టీ ఇన్సెంటివ్‌లు అంతర్భాగంగా ఉన్నాయి. ముఖ్యంగా టాటా కర్వ్ ఈవీ (Curvv EV)పై గరిష్ఠంగా రూ. 3.35 లక్షల వరకు ప్రయోజనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా, ఎంపిక చేసిన నాన్-ఎక్స్ సిరీస్ వేరియంట్లపై రూ. 3 లక్షల వరకు నగదు తగ్గింపుతో పాటు ఎక్స్ఛేంజ్ లేదా స్క్రాపేజ్ బోనస్‌లు లభించనున్నాయి. ఇతర మోడళ్లపై అందుబాటులో ఉన్న ఆఫర్ల వివరాలు ఇలా ఉన్నాయి: టాటా హారియర్ ఈవీ: ఈ మోడల్‌పై ప్రత్యక్ష నగదు తగ్గింపు లేనప్పటికీ, ఎక్స్ఛేంజ్/స్క్రాపేజ్ మరియు లాయల్టీ బోనస్‌ల రూపంలో రూ. 2.75 లక్షల వరకు ప్రయోజనాలను పొందవచ్చు. టాటా పంచ్ ఈవీ: లాంగ్ రేంజ్ (LR) వేరియంట్లపై రూ. 1.45 లక్షల వరకు, మిడ్ రేంజ్ (MR) వేరియంట్లపై రూ. 1.25 లక్షల వరకు ఆదా చేసుకునే అవకాశం ఉంది.టాటా టియాగో ఈవీ: పాత మోడళ్లపై రూ. 1.45 లక్షల వరకు, MR మరియు LR వేరియంట్లపై రూ. 65,000 నుంచి రూ. 1 లక్ష వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. టాటా నెక్సాన్ ఈవీ: ఈ మోడల్‌పై రూ. 15,000 నగదు తగ్గింపుతో పాటు ఇతర ఆఫర్ల ద్వారా కలిపి మొత్తం రూ. 50,000 వరకు ప్రయోజనాలను కంపెనీ అందిస్తోంది. గత జూన్ నెలలోనూ ఇలాంటి ఆఫర్లనే ప్రకటించిన టాటా మోటార్స్, పోటీ మార్కెట్లో అమ్మకాల జోరును కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ ఆఫర్లు షోరూం, భౌగోళిక ప్రాంతం మరియు స్టాక్ లభ్యతను బట్టి మారే అవకాశం ఉంటుంది. కాబట్టి, కొనుగోలుదారులు పూర్తి వివరాల కోసం సమీపంలోని అధీకృత డీలర్‌షిప్‌ను సంప్రదించవలసిందిగా సూచించడమైనది.

## అదానీ గ్రూప్ భారీ ఆసుపత్రి.. 1,000 బెడ్లు పేదలకు ఉచితం

- కోల్‌కతాలో 2,000 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయనున్న అదానీ గ్రూప్
- ఇందులో 1,000 పడకలు పేదలకు ఉచితంగా కేటాయింపు
- ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన బెంగాల్ సీఎం సువేందు అధికారి
- దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో అదానీ గ్రూప్ పలు సీఎస్ఆర్ కార్యక్రమాలు




పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ ఆరోగ్య రంగంలో మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా సమీపంలోని న్యూ టౌన్ ప్రాంతంలో 2,000 పడకల సామర్థ్యంతో ఒక అత్యాధునిక ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి వెల్లడించారు. ఇందులో సగం పడకలను అంటే 1,000 బెడ్లను పేద రోగులకు పూర్తిగా ఉచితంగా కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. గత శనివారం తన నియోజకవర్గం భవానీపూర్‌లో పౌర సమాజ ప్రతినిధులతో జరిగిన ఒక సమావేశంలో సీఎం సువేందు అధికారి మాట్లాడారు. తమ ప్రభుత్వం గత రెండు నెలల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, అదానీ గ్రూప్ ఆసుపత్రి ఏర్పాటుకు లిఖితపూర్వక హామీ ఇచ్చిందని స్పష్టం చేశారు. ఈ ఆసుపత్రిలో 1,000 పడకలను పేదల ఉచిత వైద్యానికి, మిగిలిన 1,000 పడకలను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తారని ఆయన వివరించారు. అదానీ గ్రూప్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో పలు కార్యక్రమాలు చేపడుతోంది. గతంలో బీహార్‌లో అఖండ జ్యోతి ఆసుపత్రితో కలిసి 'అదానీ సెంటర్ ఫర్ ఐ డిసీజెస్'ను ప్రారంభించింది. ఢిల్లీలోని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీలో కిడ్నీ సంబంధిత వ్యాధుల చికిత్స ప్రాజెక్టును కూడా విస్తరించింది. ఈ సందర్భంగా అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. "ఒక వ్యక్తికి కంటిచూపు ఇవ్వడమంటే కేవలం వైద్యం అందించడం కాదు, వారి జీవితంలోకి ఆశ, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని తిరిగి తీసుకురావడం" అని అన్నారు. కోల్‌కతాలో ఏర్పాటు చేయనున్న ఈ కొత్త ఆసుపత్రి, అదానీ గ్రూప్ ఆరోగ్య సేవల విస్తరణలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.

## భారత్-ఇంగ్లండ్ మ్యాచ్‌లో కండోమ్ యాడ్.. బీసీసీఐ పై కీర్తి ఆజాద్ ఆగ్రహం

- ఇండియా-ఇంగ్లండ్ టీ20 మ్యాచ్‌లో కండోమ్ యాడ్ రావడంపై కీర్తి ఆజాద్ అభ్యంతరం
- కుటుంబంతో కలిసి చూసే మ్యాచ్‌లలో ఇలాంటివి తగవని వ్యాఖ్య
- బీసీసీఐ వెంటనే ఈ విషయంపై దృష్టి పెట్టాలని డిమాండ్
- స్పందించకపోతే పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని హెచ్చరిక
- ఆల్కహాల్, సిగరెట్ యాడ్స్ నిషేధించినప్పుడు ఇవి ఎందుకని ప్రశ్న




భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన రెండో టీ20 మ్యాచ్ ప్రసారం సందర్భంగా ఒక అడల్ట్ కంటెంట్ (కండోమ్ యాడ్) ఉన్న ప్రకటన రావడంపై టీమిండియా మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కీర్తి ఆజాద్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోట్లాది మంది పిల్లలు, కుటుంబ సభ్యులు చూసే మ్యాచ్‌లో ఇలాంటి ప్రకటనలు ప్రసారం చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఈ విషయంపై బీసీసీఐ వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ అంశం పై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "ఇది ఒక అడల్ట్ యాడ్. పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి మ్యాచ్ చూస్తుంటారు. వారి వయసు 16 ఏళ్ల లోపే ఉంటుంది. నేను చూస్తున్నప్పుడే 44 కోట్ల మంది ఈ మ్యాచ్‌ను వీక్షిస్తున్నారు. అలాంటి సమయంలో ఇలాంటి యాడ్ రావడం సరికాదు" అని ఆజాద్ అన్నారు. ఇలాంటి ప్రకటనల వల్ల తల్లిదండ్రులు ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కొంటారని, పిల్లల నుంచి వచ్చే ప్రశ్నలకు ఏం సమాధానం చెప్పాలో తెలియని గందరగోళం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ఆల్కహాల్, సిగరెట్ ఉత్పత్తుల ప్రకటనలను నిషేధించినప్పుడు, అడల్ట్ కంటెంట్ ఉన్న యాడ్స్‌ను ఎందుకు అనుమతిస్తున్నారని ఆయన బీసీసీఐని ప్రశ్నించారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో దీని పై సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆజాద్.. "ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ను పిల్లలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. డ్యూరెక్స్ కండోమ్ కు సంబంధించిన అడల్ట్ యాడ్ స్క్రీన్‌పై రావడం సిగ్గుచేటు. బీసీసీఐ ఈ విషయాన్ని గమనించాలి" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ విషయంపై బీసీసీఐ సరైన రీతిలో స్పందించకపోతే, అవసరమైతే పార్లమెంటులో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని కీర్తి ఆజాద్ హెచ్చరించారు.

## దశాబ్దాల వివాదానికి తెర.. దినేశ్ కార్తీక్ పై భావోద్వేగంతో మాట్లాడిన మురళీ విజయ్

- దినేశ్ కార్తీక్‌పై భావోద్వేగంతో ప్రసంగించిన మాజీ క్రికెటర్ మురళీ విజయ్
- తమిళనాడు అత్యుత్తమ క్రికెటర్లలో కార్తీక్ ఒకరంటూ ప్రశంసలు
- దశాబ్దానికి పైగా ఉన్న వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యత
- టీఎన్‌సీఏ వార్షికోత్సవ కార్యక్రమంలో చోటుచేసుకున్న అరుదైన ఘటన



భారత క్రికెట్‌లో ఒకప్పుడు తీవ్ర చర్చనీయాంశమైన వ్యక్తిగత వివాదానికి దశాబ్దం తర్వాత తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకప్పటి ప్రాణ స్నేహితులు, సహచర ఆటగాళ్లు, ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో దూరమైన మురళీ విజయ్, దినేశ్ కార్తీక్‌ల మధ్య సయోధ్యకు సూచనగా ఓ అరుదైన ఘటన చోటుచేసుకుంది. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ (టీఎన్‌సీఏ) వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మురళీ విజయ్.. దినేశ్ కార్తీక్‌పై భావోద్వేగంతో ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మురళీ విజయ్ భావోద్వేగానికి గురయ్యాడు. ఒకప్పుడు తన సహచర ఆటగాడిగా ఉన్న దినేశ్ కార్తీక్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. "నేను దినేశ్ కార్తీక్ గురించి మాట్లాడాలనుకుంటున్నాను. ఇది కాస్త వింతగా అనిపించవచ్చు, కానీ నేను చిన్నప్పటి నుంచి అతడిని చూస్తున్నాను. తమిళనాడు క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ క్రికెటర్, బ్యాటర్, వికెట్ కీపర్‌లలో డీకే ఒకరని నేను భావిస్తున్నాను" అని విజయ్ అన్నాడు. విజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. "అతను ఒక డైనమిక్ పర్సనాలిటీ, నా ఆప్త మిత్రుడు. నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉండి అతని ఆటను ఎన్నోసార్లు ఆస్వాదించాను. అతనిలా ఆడటం నేను ఎప్పుడూ చూడలేదు. అతను అద్భుతమైన క్రికెటర్. తనకున్న పరిజ్ఞానంతో నాకు ఎంతో సహాయం చేశాడు. అందుకు ఇప్పుడు అతనికి ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. విజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# స్పోర్ట్స్

## పాకిస్థాన్ క్రికెట్‌లో నాటకీయ పరిణామం.. మళ్లీ టెస్టు కెప్టెన్‌గా బాబర్ ఆజం



పాకిస్థాన్ క్రికెట్ జట్టు టెస్టు కెప్టెన్సీ పగ్గాలు మరోసారి స్టార్ బ్యాటర్ బాబర్ ఆజంకే దక్కాయి. గతంలో కెప్టెన్సీకి వీడ్కోలు పలికిన అతడిని, రాబోయే వెస్టిండీస్, ఇంగ్లండ్ పర్యటనలకు సారథిగా నియమిస్తూ పాకిస్థాన్ సెలెక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నేడు ఈ కీలక ప్రకటన చేసింది. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లలో బాబర్ ఆజం జట్టును నడిపించనున్నాడు. జులై 25 నుంచి ఆగస్టు 6 వరకు వెస్టిండీస్ పర్యటన, ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఇంగ్లండ్ పర్యటన జరగనుంది. ఈ పర్యటనల కోసం వేర్వేరు జట్లను ప్రకటించారు. వెస్టిండీస్ టూర్‌కు 16 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేయగా, ఇంగ్లండ్ సిరీస్ కోసం 17 మందిని ఎంపిక చేశారు. ఇంగ్లండ్ జట్టులో సౌద్ షకీల్ పేరును చేర్చినా, అతని ఎంపిక ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. బాబర్ కెప్టెన్సీ ప్రస్థానంలో ఇది ఒక ముఖ్యమైన మలుపు. 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే నిష్క్రమించడంతో బాబర్ నైతిక బాధ్యత వహిస్తూ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత షాన్ మసూద్ టెస్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. అయితే, 2024 మార్చిలో బాబర్‌ను మళ్లీ వన్డే, టీ20 కెప్టెన్‌గా నియమించారు. కానీ, ఆ ప్రయాణం కేవలం ఆరు నెలలకే ముగిసింది. 2024 అక్టోబర్‌లో అతను మళ్లీ వైట్-బాల్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు.



# ఘనంగా ప్రారంభమైన నార్నే నితిన్ కొత్త సినిమా ఇద్దరు హీరోయిన్లతో!

-నార్నే నితిన్ హీరోగా కేవీఎన్ ప్రొడక్షన్స్ కొత్త సినిమా
-పూజా కార్యక్రమాలతో ప్రారంభం
-అనిఖా సురేంద్రన్, మేఘా శెట్టి హీరోయిన్లుగా ఎంపిక
-రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం
-ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ కెమెరామెన్‌గా బాధ్యతలు

యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది, యువ హీరో నార్నే నితిన్ తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాకు చచీచీ5 అనే వర్కింగ్ టైటిల్‌తో హైదరాబాద్‌లో ఆదివారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ చిత్రంలో నితిన్ సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. 'బుట్టబొమ్మ' ఫేమ్ అనిఖా సురేంద్రన్, కన్నడ నటి మేఘా శెట్టి కథానాయికలుగా ఎంపికయ్యారు.ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ముహూర్తపు షాట్‌కు నిర్మాత వెంకట్ కె. నారాయణ క్లాప్ కొట్టగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. కళ్యాణ్ శంకర్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తుండగా, 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలకు పనిచేసిన సెంథిల్ కుమార్ సినిమాటో గ్రాఫర్‌గా వ్యవహరించనుండటం విశేషం. పూజా కార్యక్రమాల అనంతరం చిత్ర యూనిట్ త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని ప్రకటించింది. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మూడోసారి ఓ ఇంటివాడైన ఆమిర్ ఖాన్... గౌరీ స్ప్రాట్ తో నిరాడంబరంగా వివాహం



బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన తన స్నేహితురాలు గౌరీ స్ప్రాట్‌ను ఆదివారం వివాహం చేసుకున్నారు. అతికొద్ది మంది కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ముంబైలో ఈ వేడుక నిరాడంబరంగా జరిగింది. ఇది ఆమిర్ ఖాన్‌కు మూడో వివాహం. ఈ వేడుకలో ఆమిర్ ఖాన్, గౌరీ స్ప్రాట్ క్రీమ్, లేత గోధుమ రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. వివాహ పత్రాలపై ఆమిర్ సంతకం చేస్తున్న ఫోటోను ఆయన ప్రతినిధి విడుదల చేశారు. ఈ పెళ్లికి ఆమిర్ మొదటి భార్య పిల్లలు జునైద్ ఖాన్, ఇరా ఖాన్‌తో పాటు, రెండో భార్య కుమారుడు ఆజాద్ రావు ఖాన్ కూడా హాజరయ్యారు. నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నా, దర్శకుడు అశుతోష్ గోవారికర్, నటుడు వీర్ దాస్, రాజకీయ నాయకుడు రాజ్ థాకరే వంటి ప్రముఖులు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గత మార్చిలో తన 60వ పుట్టినరోజున గౌరీతో పెళ్లి విషయాన్ని ఆమిర్ ఖాన్ అధికారికంగా ప్రకటించారు. "జులై 5న ఇంట్లోనే చాలా సింపుల్‌గా పెళ్లి చేసుకుంటున్నాం. ఇరు కుటుంబాలు, కొద్దిమంది స్నేహితులు మాత్రమే హాజరవుతారు" అని ఆయన అప్పుడు తెలిపారు. ఆమిర్ ఖాన్ 1986లో రీనా దత్తాను వివాహం చేసుకుని, 2002లో విడిపోయారు. ఆ తర్వాత 2005లో కిరణ్ రావును పెళ్లి చేసుకుని, 2021లో విడాకులు తీసుకున్నారు. ఇక గౌరీ స్ప్రాట్ ఫ్యాషన్ రంగంలో పనిచేశారు. గతంలో ఆమెకు వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. గౌరీ, తాను 25 ఏళ్లుగా స్నేహితులమని, ఇటీవలే ప్రేమలో పడ్డామని అమీర్ కొంతకాలం కిందట వెల్లడించారు.

# అందరూ ఎదురుచూస్తున్న మెలోడీ- అఖిల్ 'లెనిన్' నుంచి 'జయమంగళం' పాట రిలీజ్

-అక్కినేని అఖిల్ 'లెనిన్' చిత్రం నుంచి ఆసక్తికరమైన పాట విడుదల
'-జయమంగళం' పేరుతో లిరికల్ వీడియోను రిలీజ్ చేసిన మేకర్స్
-తమన్ స్వరపరిచిన ఈ మెలోడీకి మంచి స్పందన
-జులై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న 'లెనిన్'
-నేడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్



అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'లెనిన్'. ఈ సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్న పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'జయమంగళం' పేరుతో వచ్చిన ఈ మెలోడీ సాంగ్ పూర్తి లిరికల్ వీడియోను ఆదివారం రిలీజ్ చేశారు. "అందరూ అడిగిన మెలోడీ... అందరూ ఎదురుచూస్తున్న మెలోడీ" అంటూ చిత్ర యూనిట్ ఈ పాటను ప్రేక్షకులకు అందించింది. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ మెలోడీ పాటకు శ్రోతల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పాటలోని సాహిత్యం, ట్యూన్ సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగా విడుదలైన ఈ ఫస్ట్ సింగిల్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్‌గా, లియోన్ బ్రిట్టో సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. 'లెనిన్' చిత్రాన్ని జులై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. నేడు 'లెనిన్' చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించనున్నారు.

# కల్యాణ్ రామ్ బర్త్‌డే ట్రీట్.. 'వెంకీ-అనిల్ రావిపూడి' మూవీ నుంచి ఫస్ట్‌లుక్ విడుదల!

- కల్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా పోస్టర్ విడుదల
- వెంకటేశ్, కల్యాణ్ రామ్ మల్టీస్టారర్ నుంచి ఫస్ట్ లుక్
- సంప్రదాయ గెటప్‌లో ఆకట్టుకుంటున్న నందమూరి హీరో
- తన మొదటి హీరో కల్యాణ్ రామ్ అంటూ దర్శకుడి భావోద్వేగ పోస్ట్




నందమూరి కల్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. విక్టరీ వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న భారీ మల్టీస్టారర్ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో కల్యాణ్ రామ్ పూర్తి సంప్రదాయ గెటప్‌లో పంచెకట్టుతో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదికగా కల్యాణ్ రామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. "నా మొదటి సినిమా 'పటాస్'కు అవకాశం ఇచ్చి, ఒక కొత్త దర్శకుడిని నమ్మిన నా మొదటి హీరో, నా బెస్ట్ బడ్డీ కల్యాణ్ రామ్‌కు థ్యాంక్స్. ఈ సినిమాలో ఆయన్ను కొత్త అవతారంలో చూపించబోతున్నందుకు ఎగ్జైటింగ్‌గా ఉంది" అని పేర్కొన్నారు. అంతేగాక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను 2027 సంక్రాంతి పండుగకు థియేటర్లలోకి తీసుకురానున్నట్లు అనిల్ రావిపూడి అధికారికంగా ప్రకటించారు. 'పటాస్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడం, దీనికి విక్టరీ వెంకటేశ్ కూడా తోడవడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. షైన్ స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కీలక పాత్రలు పోషిస్తుండగా, జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# నాకు విజయాలే కొత్త.. ఫెయిల్యూర్స్ కాదు



టాలీవుడ్ విలక్షణ నటుడు సత్యదేవ్ తన సినీ ప్రయాణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు అపజయాలు కొత్తేమీ కాదని, విజయాలే కొత్తగా అనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. తన తాజా చిత్రం 'రావు బహదూర్' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సత్యదేవ్ ఈ విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నాకు అపజయాలు కొత్త కాదు, విజయాలే కొత్తగా అనిపిస్తాయి. నేను నటించిన చిత్రాల్లో కొన్ని మాత్రమే ఆశించిన విజయాన్ని అందుకున్నాయి. ఫలితంతో సంబంధం లేకుండా ప్రతి సినిమాకూ పూర్తి నిబద్ధతతో పనిచేశాను. కొన్ని చిత్రాలపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ, విడుదల తర్వాత ఫలితాలు నిరాశపరిచిన సందర్భాలు ఉన్నాయి" అని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం 'రావు బహదూర్' చిత్రానికి లభిస్తున్న ఆదరణ పట్ల సత్యదేవ్ హర్షం వ్యక్తం చేశారు. వెంకటేష్ మహా దర్శకత్వంలో తెరకెక్కిన 'రావు బహదూర్' జూలై 3న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిశ్రమ స్పందన లభిస్తున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద నిలకడైన వసూళ్లను సాధిస్తోంది. జి.ఎం.బి. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర అంకారపు, చింతా గోపాలకృష్ణ రెడ్డి ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరించడం విశేషం. చిత్ర పరిశ్రమలో ఉండే తీవ్రమైన పోటీ, ఒత్తిడి నేపథ్యంలో సత్యదేవ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# ఆన్‌లైన్ ఆర్డర్‌లో దుర్గంధం: ఫ్యాషన్ బ్రాండ్ జారా పై నటి త్రిష ఫైర్



ప్రముఖ నటి త్రిష కృష్ణన్ అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ 'జారా'పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తాను ఆర్డర్ చేసిన దుస్తులు దుర్వాసన వస్తున్నాయని, ఇలా జరగడం ఇది వరుసగా మూడోసారని ఆమె పేర్కొన్నారు. ఈ అనుభవం అత్యంత అసహ్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ, సదరు సంస్థ తన నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జారా సంస్థను ట్యాగ్ చేస్తూ త్రిష ఒక పోస్ట్ చేశారు. "ప్రియమైన జారా.. దయచేసి మేం హోమ్ డెలివరీ కోసం ఆర్డర్ చేసిన దుస్తులు దుర్వాసన రాకుండా చూసుకోండి. వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇది చాలా అసహ్యంగా ఉంది. కనీసం వాటిని ప్యాక్ చేసే ముందైనా నాణ్యతను తనిఖీ చేయండి" అంటూ ఆమె తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం 'కరుప్పు' వంటి చిత్రాలతో వార్తల్లో ఉన్న త్రిష చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆన్‌లైన్ షాపింగ్‌లో నాణ్యతా నియంత్రణ లోపాలపై ఈ పోస్ట్ సరికొత్త చర్చకు దారి తీసింది.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449